1St
Happy Work Anniversary.
Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 03 సంచిక : 141
శుక్రవారం 29 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## ఆధునికత, ఆధ్యాత్మికత కలయికే లక్ష్యం

**మహానాడులో మంత్రి ఆనం**

**మహానాడులో 'ఆనంద ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేక తీర్మానం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 రెండో రోజు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా 'ఆధునిక, ఆధ్యాత్మిక, ఆనంద ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ప్రవేశ పెట్టిన తీర్మానంపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రసంగించారు. రాష్ట్రం ఆధునికత వైపు పరుగులు తీస్తూనే, ప్రతి కుటుంబం ఆధ్యాత్మికతలోని ఆనందాన్ని అనుభవించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్ష అని ఆయన అన్నారు. అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టించడం కాదని, ధర్మంతో కూడిన సమృద్ధి, శక్తితో కూడిన శాంతిని సాధించడమని వివరించారు.ప్రస్తుత ప్రపంచం సాంకేతిక విప్లవంతో వేగంగా మారుతోందని, ఏఐ, డిజిటల్ గవర్నెన్స్, గ్లోబల్ మార్కెట్లు మన భవిష్యత్తును నిర్దేశిస్తున్నాయని ఆనం పేర్కొన్నారు. కేవలం ఆర్థిక ప్రగతిపైనే దృష్టి పెడితే సమాజం యంత్రంలా మారుతుందని, అదే సమయంలో కేవలం ఆధ్యాత్మికతే లక్ష్యమైతే ప్రపంచ పోటీలో వెనుకబడిపోతామని హెచ్చరించారు. ఈ రెండిటినీ సమన్వయం చేస్తూ ఆనంద ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఒక దార్శనిక యజ్ఞమని అభివర్ణించారు.వేదాలు చెప్పిన 'సత్యమేవ జయతే' సూత్రాన్ని అనుసరించి పరిపాలనలో పారదర్శకత, రాజకీయాల్లో నైతికత ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారని తెలిపారు.

## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 28)**

అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ

## సరిహద్దులకు 15 కి.మీ.ల పరిధిలో అక్రమ నిర్మాణాలు కూల్చేయండి



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 28)**

దేశ సరిహద్దులకు 15 కిలోమీటర్ల పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలన్నీ కూల్చివేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో రాజీ లేని విధానాన్ని అమలు చేయాలన్నారు. రాజస్థాన్ శివారులో భారత్ - పాక్ సరిహద్దులో గల అయిదు జిల్లాల భద్రతా పరిస్థితులపై బీకానేర్‌లో అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మతోపాటు పలువురు ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లకు

# తెలుగు నాట.. వెలుగు బాట

## పసుపు సైన్యం ఉరకలెత్తింది.. మహానాడు సంబరం అంబరాన్ని తాకింది...



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

క్లస్టర్ల వారీగా తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించి... వర్చువల్ విధానంలో కేంద్ర కార్యాలయంలోని కార్యక్రమాలను భారీ తెరలపై వీక్షించి..





## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది



**మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్**

**వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి**

**అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్**

**రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్

## జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం అచ్చెన్నాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో ఉన్నవాటినీ వెళ్లగొట్టారని విమర్శించారు. తెదేపా మహానాడులో ఆయన మాట్లాడారు. "వైకాపా హయాంలో అన్న క్యాంటీన్లు తొలగించారు. పేదలు రూ.5కే కడుపునిండా తినే పథకాన్ని ఎత్తివేయొద్దని శాసనసభలో కోరినా వినిపించుకోలేదు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చు చేయొచ్చు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు. 24 నెలల కూటమి

## రాజారెడ్డి రక్త చరిత్రను జగనే ప్రస్తావించారు నారా లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెదేపా కట్టుబడి ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ అన్నారు. నియోజకవర్గాల్లో సమర్థ మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. ఓ క్రమపద్ధతిలోనే ఈ సంస్కరణను చేసి చూపెడతామన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయం వద్ద మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేశ్ మాట్లాడారు. రాజారెడ్డి రక్తచరిత్రను జగనే ప్రస్తావించారన్నారు."రాజకీయాలైనా, ప్రభుత్వమైనా సంస్కరణలకు నాంది పలికింది తెదేపానే. 'కార్యకర్తే అధినేత', 'తెలుగుదేశం నా బాధ్యత' నినాదాలను బలంగా తీసుకెళ్తాం.

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నిర్వహిస్తోంది

**ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పవన్ కల్యాణ్ నివాళి**

**ప్రజా పక్షం వహించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని కొనియాడిన పవన్**

**రూ.2కే కిలో బియ్యం పథకంతో పేదల ఆకలి తీర్చారని ప్రశంస**

**ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు నడుపుతోందని వెల్లడి**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పక్షాన నిలిచిన గొప్ప నేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో ఆయన ప్రవేశపెట్టిన 'రెండు రూపాయలకే కిలో బియ్యం' పథకం చారిత్రాత్మకమైనదని గుర్తుచేశారు.ఎన్టీఆర్ చూపిన అదే స్ఫూర్తితో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 'అన్న క్యాంటీన్ల'ను నిర్వహిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. పేదలకు అండగా నిలవాలన్న ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్నామని తన సందేశంలో స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు.

## మహానాడులో మాట్లాడుతున్న వారు జగన్ కాలి గోటికి కూడా సరిపోరు: రోజా

**మహానాడులో టీడీపీ నేతల భాష అసహ్యంగా ఉందన్న రోజా**

**ఇది సైకిల్ పార్టీ మహానాడా? లేక సైకో పార్టీ మహానాడా? అంటూ ఫైర్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

మహానాడులో టీడీపీ నేతలు వాడుతున్న భాష, వారి బాడీ లాంగ్వేజ్ అసహ్యంగా ఉన్నాయని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. తమ అధినేత జగన్ కాలి గోటికి సరిపోని వారు కూడా ఆయన గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సైకిల్ పార్టీ మహానాడా? లేక సైకో పార్టీ మహానాడా? అని ప్రశ్నించారు. మహానాడు ఫ్లాప్ అయిందని... టీడీపీ కార్యకర్తలు కూడా మహానాడును పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబుది మహానాడు కాదు.. దగానాడు అనేది ప్రజలకు అర్థమయిందని రోజా వ్యాఖ్యానించారు.



## ఎన్టీఆర్ కు భారతరత్న.. మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

**తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అన్న చంద్రబాబు**

**ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది ప్రజలందరి డిమాండ్ అని వ్యాఖ్య**

**తొమ్మిది నెలల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప ఎవరికీ సాధ్యం కాలేదన్న చంద్రబాబు**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**

చరిత్ర ఉన్నంత వరకు తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనేది

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా శాశ్వతంగా అధికారంలో ఉండాలి మంత్రి డీబీవీ స్వామి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 28)**



ఎన్టీఆర్ సాధారణ రైతు కుటుంబంలో పుట్టి.. పట్టుదల, కృషినే ఆయుధాలుగా చేసుకుని సినిమా రంగంలో మకుటంలేని మహారాజుగా వెలుగొందారని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సినిమా రంగంలో తెలుగు ప్రజలు చూపించిన ఆదరణకు, వారి రుణం తీర్చుకోవాలనే ఆశయంతోనే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. 43 ఏళ్ల క్రితమే పేదల ఆహార భద్రత గురించి ఆలోచించి రెండు రూపాలయకే కిలో బియ్యం పథకాన్ని తెచ్చిన దార్శనికుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. జనతా వస్త్రాల పంపిణీతోపాటు భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పేదల కోసం పక్కా ఇళ్ల పథకాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారని మంత్రి డోలా వెల్లడించారు. రాయలసీమ కరవు వచ్చినా, దివిసీమ ఉప్పెన వచ్చినా.. స్వయంగా జోలె పట్టి విరాళాలు సేకరించి సామాజిక సేవలో ముందున్నారని

## ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 28)

మండల కేంద్రమైన తర్లుపాడులో జరుగుతున్న మహానాడులో ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు వారి గుండెచప్పుడు, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడైన స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండవ రోజు మహానాడు కార్యక్రమాన్ని తెలుగు తమ్ముళ్లు కోలాహాలంగా, ఆనందోత్సవాలతో అంగరంగ వైభవంగా కొనసాగించారు. మండల స్థాయి టిడిపి నాయకులు, క్లస్టర్, బూత్ కన్వీనర్లు తెలుగుదేశం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఉపన్యాసకులు వివరించారు. ఈ సందర్భంగా 16 పంచాయతీల నుండి తెలుగు తమ్ముళ్లు పసుపు చొక్కాలను ధరించి, జెండాలను చేత బూని వర్చువల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి సీనియర్, జూనియర్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

### పరామర్శించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి, పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 28)

బద్వేలు నియోజకవర్గం బి కోడూరులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురు టీడీపీ కార్యకర్తలను ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి గురువారం పరామర్శించారు. ప్రమాదంలో పందివీటి గ్రామానికి చెందిన లింగందిన్నె ఓబుల్ రెడ్డి, మూలవారిపల్లెకు చెందిన మాచిరెడ్డి వెంకటరామిరెడ్డి, మేకవారిపల్లెకు చెందిన వీరబోయిన రాములు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి తక్షణమే స్పందించి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గాయపడిన కార్యకర్తలకు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ స్వయంగా దగ్గరుండి మెరుగైన చికిత్స అందించారు. అనంతరం డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు తుగ్గలి నాగేంద్రతో కలిసి బాధితులకు అండగా నిలిచారు. ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్యకర్తలకు తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10,000 చొప్పున మొత్తం రూ.30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాయపడిన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఆధునికత, ఆధ్యాత్మికత కలయికే లక్ష్యం

ఆయన సారథ్యంలో, యువ నాయకులు నారా లోకేశ్ సహకారంతో రాష్ట్ర భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మతసామరస్యం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్– అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

## సరిహద్దులకు 15 కి.మీ.ల పరిధిలో అక్రమ నిర్మాణాలు కూల్చేయండి

అదనపు బాధ్యతలను అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ ప్రాంతాల్లోని అన్ని బ్యాంకింగు లావాదేవీల్లో చట్టపరమైన, ఆర్థికపరమైన నిబంధనల అమలును.. నకిలీ ఆధార్ కార్డులను పర్యవేక్షించాలని పేర్కొంది. పెద్ద వ్యాపార సంస్థల్లో తనిఖీలు జరిపి, వాటికి అందుతున్న నిధుల మూలాలను పరిశీలించాలని తెలిపింది. సరిహద్దు గ్రామాల ప్రజలకు మద్దతుగా వంద శాతం ప్రభుత్వ పథకాల అమలు జరగాలని, వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్– 2ను విజయవంతంగా అమలుచేయాలని కేంద్ర హోంశాఖ అధికారులను కోరింది.

**360 డిగ్రీల భద్రతా కవచం**

ప్రతి సరిహద్దు జిల్లాకు పౌరులు, ప్రభుత్వ యంత్రాంగం, భద్రతా సంస్థలతో కూడిన 360 డిగ్రీల భద్రతా కవచాన్ని ఏర్పాటుచేయాలని అమిత్ షా సూచించారు. చొరబాట్లు, మాదకద్రవ్యాల స్మగ్లింగు, ఆక్రమణలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, ఇతర సరిహద్దు నేరాల వంటి సమస్యలను పరిష్కరించడానికి బీఎస్ఎఫ్, సీబీడీటీ, ఎన్‌సీబీ, ప్రభుత్వ యంత్రాంగాల భాగస్వామ్యంతో సరిహద్దు నిర్వహణకు సమన్వయ విధానం అవసరమన్నారు. సైబర్ నేరాలను ఎదుర్కోడానికి 1930 కాల్ సెంటర్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలపై రెండు నెలల తర్వాత తిరిగి సమీక్ష, అభిప్రాయ సేకరణ చేపడతామని అమిత్ షా తెలిపారు.

**అక్రమ వలసల ప్రభావం దేశమంతా..**

అక్రమ వలసల కారణంగా జనాభా లెక్కల్లో అసహజ మార్పులు కేవలం సరిహద్దు ప్రాంతాలకే పరిమితం కాలేదని కేంద్ర హోంశాఖ తెలిపింది. వీటి ప్రభావం పట్టణ కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, గిరిజన ప్రాంతాలు, సామాజికంగా.. ఆర్థికంగా సున్నితమైన ఇతర ప్రాంతాల వరకు విస్తరించినట్లు ఈ పరిణామాల అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుచేస్తూ హోంశాఖ జారీ చేసిన నోటిఫికేషను పేర్కొంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షతన ఈ కమిటీని ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే.

## జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం అచ్చెన్నాయుడు

ప్రభుత్వ పాలనలో రూ.24లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. ప్రజలు, ప్రాంతాల మధ్య జగన్ తగవులు పెట్టి 3 రాజధానులన్నారు. మూడు ప్రాంతాల్లోనూ వైకాపాకు ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టారు.

2014–19 మధ్య తెదేపా అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధి, సంక్షేమం గతంలో ఎప్పుడూ జరగలేదు. కానీ మనం చేసింది చెప్పుకోలేదు. వైకాపా అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో మనకు నష్టం జరిగింది. జగన్.. ఈసారి మీకు ఆ ఛాన్స్ ఇవ్వం. చేసిన పనులు ప్రజలకు చెప్పి.. వారిని చైతన్యపరిచి ఈ రాష్ట్రంలో వైకాపాను పాతాళానికి పాతిపెడతాం" అని అచ్చెన్నాయుడు అన్నారు.

## రాజారెడ్డి రక్త చరిత్రను జగనే ప్రస్తావించారు: నారా లోకేశ్

పార్టీ నుంచి జెన్‌జీ ఏం ఆశిస్తుందో అందుకు తగ్గట్టుగా నిరంతరం సంస్కరణలు కొనసాగుతుంటాయి. ఇది నిరంతర ప్రక్రియ. ఈ విషయంలో ఎలాంటి ఇగోలు లేకుండా కూర్చుని చర్చించుకుంటాం. రెండోరోజు మధ్యాహ్నం వరకు మహానాడులో 11.27లక్షల మంది పాల్గొన్నారు.

గొడ్డలి పార్టీ నేత.. విమర్శలే పనిగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్క టీచర్ పోస్ట్ అయినా నిబంధనలకు విరుద్ధంగా భర్తీ జరిగిందా? డీఎస్సీపై ఎన్ని కేసులు వేసినా న్యాయస్థానం అన్నింటికీ క్లీన్‌చిట్ ఇచ్చింది. నియామకాలు జరిగిన 6 నెలల తర్వాత దుష్ప్రచారం చేస్తున్నారు. రాజారెడ్డి రక్తచరిత్రను జగనే ప్రస్తావించి.. ప్రజలందరికీ తెలిసేలా చేసుకున్నారు" అని నారా లోకేశ్ అన్నారు.

## మహానాడులో మాట్లాడుతున్న వారు జగన్ కాలి గోటికి కూడా సరిపోరు: రోజా

మహానాడులో టీడీపీ నేతలంతా ఎక్కువగా జగన్ నామస్మరణే చేస్తున్నారని అన్నారు. జగన్ అంటేనే టీడీపీ నేతల వెన్నులో వణుకు పడుతోందని చెప్పారు. జగన్ దెబ్బకు ఢిల్లీలో అమిత్ షా కాళ్లను లోకేశ్ పట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారి పోయాయని విమర్శించారు. విపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. సైకో పాలనతో జనాలను వేధిస్తున్నది మీరు కాదా చంద్రబాబు అని రోజా ప్రశ్నించారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలను కనాలని మహిళలకు చెప్పడానికి చంద్రబాబు ఎవరు అని అన్నారు. నందమూరి హరికృష్ణ శవం దగ్గర కేటీఆర్ తో పొత్తుల గురించి మాట్లాడింది మీరు కాదా? అని ప్రశ్నించారు. లోకేశ్ ఎమ్మెల్యేగా తొలిసారి పోటీ చేసినప్పుడు ఓడిపోయారని... ఓటమి ఎరుగని నేత జగన్ అని అన్నారు.

తన చెల్లెలికి జగన్ ఇచ్చినంత ఆస్తి ప్రపంచంలో ఎవరూ ఇచ్చి ఉండరని రోజా అన్నారు. హెరిటేజ్ ఆస్తుల్లో తల్లికి, చెల్లికి చంద్రబాబు ఎంత వాటా ఇచ్చారో చెబుతారా అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ వివేకా హత్య జరిగిందని చెప్పారు. వివేకా హత్య గురించి షర్మిల, సునీత అప్పుడు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న.. మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

ప్రజలందరి డిమాండ్ అని చెప్పారు. మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి, దేశానికి విశేష సేవలు అందించిన ఎన్టీఆర్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని మహానాడులో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగానే మహిళలకు 33 శాతం సీట్ల ప్రకటనను నారా లోకేశ్ చేశారని చంద్రబాబు తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని... ఎన్టీఆర్ ఇచ్చిన ఆ సిద్ధాంతం శాశ్వతంగా కొనసాగుతుందని చెప్పారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకోవడం ఎన్టీఆర్ కు తప్ప చరిత్రలో మరెవరికీ సాధ్యం కాలేదని అన్నారు. సినీ చరిత్రలో ఎన్టీఆర్ కు ప్రత్యామ్నాయం లేదని... ఆయన చేసిన పాత్రలు మళ్లీ చేయాలంటే ఆయనే మళ్లీ పుట్టాలని వ్యాఖ్యానించారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా శాశ్వతంగా అధికారంలో ఉండాలి: మంత్రి డీబీవీ స్వామి

తెలిపారు.ప్రజలకు అధికారాన్ని మరింత చేరువ చేయడానికి పటేల్, పట్వారీ, మునసబు వ్యవస్థలను రద్దు చేసి.. మండల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. విద్యావంతులు, యువత, సామాన్య ప్రజలకు రాజకీయాల్లో అధికార పీఠం దక్కేలా చేసిన గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటితే.. చంద్రబాబు తెలుగు ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి ప్రపంచ నలుమూలలా ఎదిగేలా చేశారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబుని అక్రమంగా నిర్బంధిస్తే.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా ఒక్కటై నిరసన తెలిపి తమ ఆత్మగౌరవాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 ఏళ్లయినా.. కార్యకర్తల్లో అదే ఉత్సాహం, నాయకుల్లో అదే కొత్తదనం కనిపిస్తోందన్నారు. ఒక ప్రభుత్వం నిరంతరాయంగా అధికారంలో ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయన్నారు. గత ఐదేళ్ల ప్రతిపక్ష కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ఎన్టీఆర్ కలలుగన్న విధంగా రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని తెలిపారు. అందుకోసం కార్యకర్తలంతా కృషి చేయాలని డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ–అటెండెన్స్ లో వీరంతా నమోదు చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు. జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

## తెలుగు నాట.. వెలుగు బాట

పార్టీ ఎదుగుదలకు ఎంతో శ్రమించిన కార్యకర్తలను సన్మానించి... మహాపండగలా నిర్వహించారు. క్లస్టర్ల వారీగా జిల్లా నేతలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. జిల్లా తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. పార్టీకి సంబంధించిన ముఖ్యమైన అంశాలు, తీర్మానాలు ప్రస్తావించినప్పుడు చప్పట్లతో ఆమోదం తెలిపారు. పెమ్మసాని గుంటూరు నగరంలో పలు క్లస్టర్లలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరై శ్రేణులను ఉత్సాహపరిచారు. తెదేపా కేంద్ర కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, గల్లా మాధవి, లోకేశ్ తదితరులుతరలివచ్చిన కార్యకర్తలు.. ప్రతి బూత్ నుంచి పదిమందిని ఆహ్వానించినా... అన్నిచోట్లా అంతకుమించి కార్యకర్తలు హాజరయ్యారు. మహిళలు చేతులపై తెదేపా జెండాలు గోరింటాకుతో వేసుకుని అభిమానాన్ని చాటుకున్నారు. హాజరైన వారికి మజ్జిగ, అల్పాహారం, భోజనాలు అందించారు. దుగ్గిరాల మండలం ఈమనిలో పసుపు జెండాలు, ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ చిత్రాలతో అలంకరించిన ఎడ్ల బళ్లపై కార్యకర్తలు హాజరుకావడం అందరినీ ఆకట్టుకుంది.ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పల్లా శ్రీనివాసరావు, యనమల రామకృష్ణుడు79 క్లస్టర్లలో...జిల్లాలో 79 క్లస్టర్లలో ఏర్పాట్లు చేశారు. వర్చువల్ విధానంలో ప్రసారాలకు అంతరాయం కలగకుండా ముందురోజే సాంకేతికంగా పరీక్షించి అంతా సిద్ధం చేశారు. స్థానికంగా హాజరైన నేతలు, కార్యకర్తలు కేంద్ర కార్యాలయంలో కనిపించేలా కెమెరాలు ఏర్పాటు చేశారు. పార్టీ తరఫున నియోజకవర్గానికి ఒక పరిశీలకుడు వచ్చి అధిష్ఠానానికి నివేదిక పంపించారు.తొలుత క్లస్టర్ల వద్ద పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు.దుగ్గిరాల: ఈమనిలో తెదేపా శ్రేణుల ఉత్సాహం చనిపోయిన నేతలు, కార్యకర్తలకు సంతాపంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిమిషం మౌనం పాటించారు.పెదకాకానిలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ హజ్ యాత్రలో ఉండడంతో స్థానిక నేతలు కార్యక్రమాలను వీక్షించారు.

## త్యాగానికి, ప్రేమకు, సహనానికి చిహ్నామే పవిత్ర బక్రీద్ పండుగ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 28)

మండలంలోని తుమ్మలచెరువు, తర్లుపాడు, చెన్నారెడ్డిపల్లి, పోతలపాడు, గానుగపెంట గ్రామాల్లోని ముస్లిం సోదర, సోదరీమణులందరు బక్రీద్ పండుగను పవిత్ర మాసంగా భావించి కఠినమైన ఉపవాసాలతో వారు దైవభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరూ వారి యొక్క ప్రార్థన మందిరాల నుండి గ్రామ శివారులో ఉన్న ఈద్గాల వద్దకు భక్తిశ్రద్ధలతో అక్కడికి కుటుంబ సమేతంగా వెళ్లి అల్లాను ప్రార్థించుకున్నారు. ఈ పవిత్ర ఈద్–ఉల్–అజ్హా పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాలు నింపాలని, అల్లాహ్ ఆశీస్సులతో అందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లి విరియాలని మనసారా కోరుకున్నారు. సమాజంలో ప్రేమ, సోదర భావం, ఐక్యత మరింత పెరిగి అందరూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ బక్రీద్ పండుగ మనందరికీ కొత్తఆశలు, విజయాలు తీసుకురావాలని కోరుకుంటున్నామన్నారు. పేదలకు సహాయం చేయడం, మనుషుల మధ్య ప్రేమను పంచడం, త్యాగం, సేవాభావాన్ని గుర్తుచేసే ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ మరొక్కసారి ముస్లిం సోదరసోదరీమణులందరికీ ముస్లిం పెద్దలు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
29.05.26 శుక్రవారం

# నా బిల్లులే పాస్ చేయాలి




బిల్లుల్లో అక్రమాల పై ఎపిసోడ్ 2లో...

పాత కమిషనర్ నారాయణరెడ్డి హయాంలో జరిగిన పనులకు బిల్లులు చేయను

అప్పట్లోనే చేయించుకోవాలి కదా అని ప్రశ్నలు

తన స్వంత బిల్లులు చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్న కమిషనర్

ఇతర బిల్లులు చేసేది లేదని స్పష్టంగా చెబుతున్న వైనం

కమిషనర్ వ్యవహారంతో కుంటుపడిన అభివృద్ధి

నేగర పంచాయతీ కార్యాలయంలో త్రిముఖ పోరు

ముగ్గురు అధికారుల మధ్య చిచ్చు

ఇదీ పొదిలి నగర పంచాయతీ కమిషనర్ మారుతీరావు తీరు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 28)

ఏదైనా ఓ శాఖలో మొదటి స్థానంలో నిలిచే అధికారి కింది స్థాయి అధికారులు, సిబ్బందికి ఏమైనా పొరపత్యాలు ఉంటే వాటిని సరి చేస్తూ ప్రజలకు మంచి నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తుంటారు. కాని కొంత మంది అధికారులు మాత్రం తమ కింది స్థాయిలో ఉండే సిబ్బంది ఏమైనా పర్వాలేదు తాను మాత్రం బాగుంటే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. అటువంటి కోవకు చెందిన అధికారే పొదిలి నగర పంచాయతీ కమిషనర్ మారుతీరావు. కలిసి పని చేయాల్సిన ముగ్గురు అధికారుల మధ్య చిచ్చు రేపి తానొక్కడే సంపాదించుకోవాలనే కోరికతో ఎంతో కష్టపడి కమిషనర్ పోస్టు సాధించాడు. గత 10 సంవత్సరాలకు పైగా పొదిలి మేజర్ పంచాయతీ కాలం నుండి నేటి మున్సిపాల్టీ వరకు పాతుకుపోయారు. ఏ వీధిలో ఏం జరుగుతుందో అన్ని అవగాహన కల్గి ఉన్నారు. ఇదే అతను సంపాదించుకోవడానికి మార్గం సుగుమం అయ్యిందనే ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పొదిలి నగర పంచాయతీలో జరిగిన ఆక్రమణలను తొలగించేందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆక్రమణలు తమ పార్టీ వారు చేసినా తొలగించాల్సిందేనంటూ హుకుం జారీ చేశారు. అయితే మొదటగా పూసల శ్రీనివాసులు ఆ తర్వాత కెఎల్ నారాయణరెడ్డి పొదిలి నగర పంచాయతీలో ఆక్రమణలను తొలగించేందుకు నడుం బిగించారు. ఆక్రమణలు ఎవరు చేసినా చర్యలు మాత్రం చేపట్టారు. అందుకు పూర్తి సహాయ సహకారాలు ఎమ్మెల్యే అందజేశారు. అయితే కొన్ని అనివార్య కారణాలతో వీరద్దరు ఒకరి తరువాత ఒకరు బదిలీ అయ్యారు. కెఎల్ నారాయణరెడ్డి సమయంలో భారీగా ఆక్రమణల తొలగింపు జరిగింది. ఈ క్రమంలో భారీగా నిధులు ఖర్చు చేసి ఆక్రమణల తొలగింపు, చిన్న చిన్న చప్టాల నిర్మాణాలు, జేసీబీల సహాయంతో చెట్లు తొలగింపు వంటి కార్యక్రమాలు చాలా వేగంగా చేపట్టి పొదిలి పట్టణానికి కొన్ని రూపురేఖలు తీసుకువచ్చారు. అయితే ఆయన ఒంటెద్దుపోకడతో ఇక్కడ నుంచి బదిలీ అయ్యారు. ఆ తర్వాత ఇక బయట నుంచి ఏ అధికారిని నియమించకుండా గత పదేళ్ళకు పైగా పొదిలిలో శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న మారుతీరావును కమిషనర్‌గా నియమించేందుకు ఎమ్మెల్యే అంగీకరించారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసిన కాలంలో పొదిలి నగర పంచాయతీలో శానిటేషన్ బాగా జరిగేది. అయితే ఎప్పుడైతే కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారో ఇక అప్పటి నుంచి తన ప్రతాపం చూపెడుతూనే ఉన్నారు. అటు కింది స్థాయి అధికారుల పై పెత్తనం చేయడం ప్రారంభించారు. తాను చెప్పిన పనులు మాత్రమే చేయాలంటూ హుకుం జారీ చేశారు. కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మారుతీరావు తొలి నాలుగు రోజులు మాత్రం పంచాయతీ స్థలాలను ఆక్రమణలు చేస్తే సహించేది లేదని ఆదేశాలిచ్చారు. కేవలం ఆదేశాలు మాత్రమే ఇచ్చారు తప్ప చేసిందేమీ లేదు. ఆయనకు కమిషనర్ పోస్టు వచ్చిన తర్వాత పట్టణంలో పారిశుధ్యం, సాగర్, బుగ్గచలం నీటి విడుదల, ఇతర మరమ్మతులు కానీ ఏ పని సక్రమంగా చేసిన దాఖలాలు లేవు. ఓ దశలో ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఇదేనా మీరు చేసే పని అంటూ నానా చీవాట్లు పెట్టారు. అయినా ఆయన పనితీరులో మాత్రం ఏ మాత్రం మార్పు లేదు. కనీసం ఇంటి పన్ను బకాయిల వసూళ్ళు కూడా చేసిందేమీ లేదు. సిబ్బందికి టార్గెట్‌లు ఇచ్చారే తప్ప ఏ రోజు ఆ టార్గెట్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించిన సందర్భాలు లేవంటే ఆయన పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బాధ్యతలు చేపట్టే ముందు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో తాను పొదిలిలో చాలా కాలంగా పనిచేస్తున్నానని, తాను పొదిలిని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమో కాని ఆయన జేబులు నింపుకోవడానికి ఆయన పెట్టిన ఖర్చులకు బిల్లులు పెట్టుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అనారోగ్యం కారణంగా కొన్ని రోజులు సెలవు పెట్టి వెళ్ళారు. అయితే ఈ సమయంలో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న షేక్షావలి ఇన్‌ఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎమ్మెల్యే ఆదేశాలతో ఇంటి పన్నులు వసూలు చేయడం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన పని చేసిన కొద్ది కాలంలోనే దాదాపు రూ.1.30 కోట్లు వరకు ఇంటి పన్ను బకాయిలు వసూలు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టుబాకో బోర్డు పన్ను బకాయి దాదాపు రూ.23 లక్షలు పంచాయతీకి జమ చేయించారు. ఇక అంతే అప్పటి వరకు సెలవులో ఉన్న కమిషనర్ ఆఘమేఘాలపైన ఆ రూ.23 లక్షల్లో తాను పెట్టిన ఖర్చులు వసూలు చేసుకునేందుకు సెలవు రద్దు చేసుకుని రూ.23 లక్షలు నగదు జమ అయిన రెండో రోజు తిరిగి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలోనే మేనేజర్ షేక్షావలి ఆ నిధులను పంచాయతీలో పని చేస్తున్న సిబ్బంది జీతాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. కాని డ్రాయింగ్ పవర్ కమిషనర్ చేతిలో ఉండడంతో ఏమి చేయలనే నిస్సహాయ స్థితిలో ఉన్నారు. ఇక అప్పటి నుంచి కమిషనర్ మారుతీరావు ఆ నిధుల్లో తాను పెట్టిన ఖర్చులకు బిల్లులు పెట్టి మరీ దాదాపు రూ.10 లక్షలు డ్రా చేసుకున్నట్లు సమాచారం. వాటితో పాటు ఇంకా కొన్ని బిల్లులు తనవి మాత్రమే చేయాలని కింది స్థాయి అధికారుల పై ఒత్తిడి పెంచారు. అతనికి అనుకూలంగా ఉండే సిబ్బందిని పక్కన పెట్టుకుని మరీ బిల్లులు చేయించుకున్నారు. బిల్లులు చేయాల్సిన సిబ్బంది తాను చేయాల్సిన పని నువ్వెందుకు చేశావంటూ బిల్లులు చేసిన వ్యక్తి ని ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మున్సిపల్ కమిషనర్ హోదాలో ట్రేడ్ లైసెన్సులకు సంబంధించి సుమారు రూ.7 లక్షలు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.2 లక్షలు మాత్రమే వసూలు చేసినట్లు తెలిసింది. వసూలు చేయాల్సిన బకాయిలను వసూలు చేయకపోగా వసూలు అయిన నగదులో తనకు చెందిన బిల్లులు మాత్రం జమ చేసుకుని తన కుడుపునింపుకుంటున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే మున్సిపాల్టీలోనే కమిషనర్, మేనేజర్, మున్సిపల్ ఏఈల మధ్య కోల్డ్ వార్ నడుస్తూనే ఉంది. మేనేజర్, మున్సిపల్ ఏఈ ఏ బిల్లు పెట్టినా చేయకుండా కమిషనర్ మున్సిపాల్టీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఈ కోల్డ్ వార్‌కు ప్రధాన కారణం మున్సిపల్ కమిషనర్ మారుతీరావు వ్యవహారశైలి అని కార్యాలయ వర్గాల్లో సైతం తీవ్ర చర్చ నడుస్తుంది...!

**మున్సిపల్ కమిషనర్ పనితీరుతో ఎమ్మెల్యే కందులకు చెడ్డ పేరు**

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మారుతీరావు తొలి నుండి వివాదాల్లోనే ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి గ్రీవెన్స్‌లోనే ఎమ్మెల్యే కందుల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి పని చేయడం చేతకాకపోతే సెలవు పై వెళ్ళిపోవాలని సూచించారు. ఆ తర్వాతా కొద్ది రోజులకే ఆరోగ్యం బాగాలేదని సెలవు పెట్టిన ఆయన ఆ నాటి నుంచి పొదిలి పంచాయితీ అభివృద్ధి చేసిన కృషి శూన్యం. కేవలం ఆయన మున్సిపాల్టీలో పెట్టిన ఖర్చులకు బిల్లులు చేసుకునేందుకు, ఇన్‌ఛార్జి కమిషనర్ వసూలు చేసిన ఇంటి పన్ను బకాయిల నగదులో తన ఖర్చులు వసూలు చేసుకునేందుకే తిరిగి బాధ్యతలు స్వీకరించారనే ఆరోపణలు అప్పట్లో గుప్పుమన్నాయి. ఈ పాటికే గ్రౌండ్ లెవల్‌లో పంచాయతీ పరిధిలో ప్రజలకు అందాల్సిన ముఖ్యమైన సేవలు అయిన పారిశుధ్యం, సాగునీరు, ఇతరత్రా పనుల్లో పూర్తి నిర్లక్ష్యంగా కమిషనర్ ఉన్నారు.

నగరపంచాయతీలో కలిసిమెలసి పని చేయాల్సిన అధికారులతో ప్రతి నిత్యం వివాదాలు పెట్టుకోవడం పై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చడంలో లేదు. ఎమ్మెల్యేకు చెడ్డపేరు వస్తే తనకేమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కింది స్థాయిలో ప్రజలు అధికారులు చేస్తున్న తప్పులకు పట్టణ ప్రజలు ఎమ్మెల్యేను తప్పుపడుతున్నారు. ఎమ్మెల్యే ఎన్ని సార్లు కమిషనర్, ఇతర పంచాయతీ అధికారులకు ప్రజల సమస్యల విషయంలో అలసత్వం వద్దని చెబుతున్నా కమిషనర్ మాత్రం అవేమీ పట్టనట్లుగా పని చేస్తున్నారు. కేవలం తనకు రావాల్సిన బిల్లులు వసూలు చేసుకునేందుకు ఆయన తన కమిషనర్ హోదాను ఉపయోగిస్తున్నారు తప్ప ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక్క శాతం కూడా ఉపయోగించడం లేదని పొదిలి నగర పంచాయతీ ప్రజలు కోడై కూస్తున్నారు. రెండు రోజుల క్రితం బిల్లుల విషయంలో కార్యాలయంలో పెద్ద ఎత్తున వాదనాలు జరిగాయి. గత కమిషనర్ నారాయణరెడ్డి పని చేసిన కాలంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు తాను చేయనని, కేవలం తన హయాంలో జరిగిన పనులకు మాత్రమే బిల్లులు చేస్తానని చెప్పడమే ఈ వివాదానికి కారణం. వాస్తవంగా ఏ అధికారి పని చేసినా వారు కేవలం పంచాయతీ అభివృద్ధికి మాత్రమే ఖర్చులు పెడతారు తప్ప వారి స్వంత పనులకు ఖర్చు పెట్టి బిల్లులు చేసుకోరు. కాని ఈయన మాత్రం తాను పెట్టిన ఖర్చులకు బిల్లులు చేసుకుంటూ మిగిలిన అధికారుల బిల్లులు పెట్టమంటే మాత్రం ససేమిరా అంటూ సమాధానమిస్తున్నారు. మరి పంచాయతీలోని మున్సిపల్ ఏఈ, మేనేజర్ అందరూ సమన్వయం చేసుకుంటూ బిల్లులు చేసుకుంటనే అన్ని పనులు సక్రమంగా జరుగుతాయి. కానీ కమిషనర్ మారుతీరావు మాత్రం అవేమి పట్టించుకోకుండా తన బిల్లులు మాత్రమే చేయాలని ఆదేశాలు జారీ చేయడం పై కార్యాలయంలోని అధికారులు పెదవి విరుస్తున్నారు. పంచాయతీ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేకు చెడ్డపేరు రాకుండా ఉండేందుకు పని చేయాల్సిన కమిషనర్ ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేసిన దాఖలాలు లేవు.

చెడ్డ పేరు వస్తే ఎమ్మెల్యేకే కదా తనకేమి సంబంధం అన్నట్లుగా తన స్వంత నిధుల కోసం తాపత్రయపడుతున్నారు. దీనిని బట్టి చూస్తే మున్సిపాల్టీ అభివృద్ధి పై ఏ మేర బాధ్యత కమిషనర్‌కు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కమిషనర్ వ్యవహారం పై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న పాత బిల్లులను చేయించి మున్సిపాల్టీ అభివృద్ధి జరిగేలా చూడాలని నగర పంచాయతీ ప్రజలు వేడుకుంటున్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు పొదిలిలో నియోజకవర్గ స్థాయి పిజిఆర్ఎస్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 28)

మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆధ్వర్యంలో శుక్రవారం పొదిలిలో తొలిసారి నియోజకవర్గ స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పొదిలి పట్టణంలోని రథం రోడ్‌లో గల శ్రీ సాయి బాలాజీ కళ్యాణ మండపంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. కావున నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, పొదిలి, కొనకనమిట్ల మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసుకొని అధికారులకు అందజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 28)

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణంలోని క్లస్టర్ 4, కొనకనమిట్ల మండలంలోని క్లస్టర్8, 9, పొదిలి మండలం, పట్టణశలోని క్లస్టర్ 10, 11 లలో వర్చువల్ మహానాడులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి క్లస్టర్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతిచోట కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి నాయకులు మూడు వేల పెన్షన్ ఇవ్వడానికి నాలుగున్నర సంవత్సరకాలం తీసుకున్నారని అదే మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మూడు నెలల లోపే ఆ పెన్షన్ను 4 వేలకు పెంచామని అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ లాంటి ఎన్నో పథకాలను అమలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు హామీ (తరువాయి 4లో...)



## తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 28)

తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్ టి రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బి ఎన్ విజయకుమార్‌లతో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు విలేకరులతో మాట్లాడుతూ (తరువాయి 4లో...)

## సమాజ సేవకు అవార్డు అందుకున్న అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్‌కు ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 28)

హైదరాబాద్‌లోని టెక్నో మహేంద్ర సమావేశ మందిరంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక "బి ది చేంజ్" అవార్డు కార్యక్రమంలో కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్ అత్యున్నత "అపెక్స్ అవార్డు"లో భాగమైన "వ్యాన్‌గార్డ్" అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించారు.గత రెండు దశాబ్దాలుగా సమాజ హితం, ప్రజల శ్రేయస్సు, విద్యా అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాసేవ పట్ల అంకితభావానికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించడం విశేషం.ఈ సందర్భంగా కనిగిరిలోని వారి కార్యాలయంలో సామాజిక సేవకులు ఘనంగా సన్మానించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చమిడిశెట్టి శ్రీనివాసులనాయుడు, మదర్ సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ నాయబ్ రసూల్, సభ్యులు ఎల్ ఐ సి నారాయణ, ఆర్ ఎం పి చెంచులు, న్యాయవాది షేక్ సుమైర్ తదితరులు శాలువాతో సత్కరించి పూలమాలతో అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్,అడ్వకేట్ షేక్ అబ్దుల్ గఫార్ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, విద్యా ప్రోత్సాహానికి, సేవా కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.లుపునిచ్చారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజాసేవలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న మహానేత అన్నారు. ఎన్టీఆర్ కళారంగంలో తన అద్భుతమైన ప్రతిభతో కోట్లాది మంది అభిమానులను ఆకట్టుకుని, ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన పాత్రలు న్యాయం, ధర్మం, పరోపకారం వంటి విలువలను ప్రజల హృదయాల్లో నాటే విధంగా ఉండటం విశేషమన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని, భారతీయ చలనచిత్ర రంగానికి, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు ఆయన అందించిన సేవలు అపూర్వమైనవని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సాయి విద్యార్థినికి నవోదయలో సీటు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)



ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని నల్లపరెడ్డి నేహశ్రీ (కరేడు) కి మార్కాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందడం జరిగింది. సీటు సాధించిన నేహశ్రీని పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు



తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన స్వర్గీయ ఎన్‌టి రామారావు జయంతి వేడుకులను అధికారికంగా జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నటనలో తన విశ్వరూపం చూపిన అన్న ఎన్టీర్ రాజకీయాలలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పాలిట పెన్నిధిగా నిలిచారన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు లోకేష్ పయనిస్తున్నారన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు యుగపురుషుడు, సినీ రంగంలో రారాజుగా వెలుగొందిన వ్యక్తి, వారు రాజకీయాల్లో వచ్చిన తరువాత ఆనాటి పరిస్థితుల్లో పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు రూపాయలకే కిలో బియ్యం, మహిళలకు సమాన హక్కు కల్పించడం, పక్కా గృహల నిర్మాణాలు వంటి ఎన్నో పథకాలు ఈ రోజుకు అమలు జరుగుతున్నాయన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ పర్సన్ ఇంచార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచరిత్ర, ఒంగోలు మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరావు, మాజీ నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, స్టెప్ సిఈఓ శ్రీమన్నారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.











# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలి













ఇచ్చినట్టు మార్కాపురం జిల్లా ప్రకటించారని, పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును గత వైసిపి నాయకులు ప్రారంభించి వెళ్లిపోయారని ఇప్పటికి ఆ ప్రాజెక్టు పూర్తి కావడానికి రూ.2500 కోట్లు అవసరమని ఈ సంవత్సరం ఆగస్టు దాన్ని పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని అన్నారు. ఇప్పటికే కొనకనమిట్ల మండలంలో మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ శరవేగంతో పూర్తవుతుందని తద్వారా కొన్ని వేల మందికి ప్రత్యక్ష పరోక్ష ఉపాధి లభిస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం కార్యకర్తలందరూ ఐక్యమత్యయంగా పనిచేసే విజయ బావుటా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా తాగునీరు అందించాలని, మార్కాపురం మెడికల్ కాలేజీని పూర్తి చేయాలని, పొదిలి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోకి తేవాలని తీర్మాణాలు ప్రవేశపెట్టారు. తీర్మానాలన్నింటిని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, పొదిలి ఏఎంసి చైర్మన్‌లు మాలపాటి వెంకటరెడ్డి, డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాజీ ఏఎంసి చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మార్కాపురం టౌన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి కందుల రామిరెడ్డి, కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చిన్నారికట్ల సొసైటీ ప్రెసిడెంట్ , వెలిగొండ దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, పొదిలి మండల, పట్టణ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, ఆయా క్లస్టర్లలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103 జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 28)



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను నూజెండ్ల మండలంలో ఘనంగా నిర్వహించారు. వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో తలార్లపల్లి పంచాయతీ, మారెళ్లవారిపాలెం పంచాయతీ పరిధిలోని కమ్మరిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. నూజెండ్లలో మహిళలు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీసాల మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అయిన తెలుగుదేశం పార్టీ, తెలుగుజాతి ఉన్నంతవరకు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీరు అందించడమే లక్ష్యంగా పుట్టిన టిడిపి, బడుగు బలహీన వర్గాలకు గుర్తింపు, గౌరవాన్ని తెచ్చిపెట్టిందని కొనియాడారు. మహానాడు స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి కుట్రలను ఎదుర్కొని, గ్రామ, గ్రామాన తెలుగుదేశం కూటమి జెండాలను ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో వేడుకలను జయప్రదం చేసిన నాయకులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్

## కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మాంచూరు సూర్యనారాయణరెడ్డి

## బద్వేల్‌లో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 28)

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని కడప జిల్లా డీసీసీబీ చైర్మన్, మహానాడు ఇన్‌చార్జ్ మాంచూరు సూర్యనారాయణ రెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర కొనియాడారు. గురువారం బద్వేల్ పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మొదట పట్టణంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి 'రాఘవేంద్ర మహానాడు' వరకు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఎన్టీఆర్ అమరహే అంటూ కార్యకర్తల నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. మహానాడు ప్రాంగణానికి చేరుకున్న తర్వాత ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమ విశేషాలను, డిజిటల్ ప్రదర్శనలను వారు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాంచూరు సూర్యనారాయణరెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు సినీ రంగంలోనే కాకుండా, రాజకీయాల్లోనూ అపూర్వమైన విప్లవాత్మక మార్పులు తెచ్చారని గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రూ.2లకే కిలో బియ్యం, పరిపాలనా వికేంద్రీకరణ కోసం మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా దృక్పథం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెండవ రోజు కూడా మహానాడులో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో విశేష సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి భారీ స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు రావడంతో వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనాలలో ఎక్కడ ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు అనేక కౌంటర్ల ద్వారా వారికి భోజన సదుపాయం కల్పించడంతో పలువురు ప్రజలు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు. అలాగే బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన 12 క్లస్టర్ల పరిధిలో మహానాడు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూర్ సూర్యనారాయణరెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గల నాగేంద్ర పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పివిఎన్ ప్రసాద్, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జహంగీర్ భాష, కొంకుల రాంబాబు, రామకృష్ణ, రవి, మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, లకిడి విజయభాస్కర్, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, నరసింహారెడ్డి, పంగా శ్రీకాంత్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, ఎస్ ఎల్ వి ఎం పాఠశాల కరస్పాటి శంకర్ రెడ్డి, కొలవలి వేణుగోపాల్, పల్లె రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వడ్లపూడి నాగభూషణం, బెస్తమల్ల శివ, చెవుల కృష్ణమూర్తి, చిన్న, మురళి, నరసారెడ్డి, అశోక్ రాజు, పబ్బతి శివరామ్, నరసయ్య, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## కరేడు గ్రామంలో ఘనంగా మహానాడు సంబరాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 28)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నేలటూరి ఆదాము ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు గారి విగ్రహం దగ్గర తెలుగు తమ్ముళ్లు తప్పెట్ల తో ఉత్సాహంగా ఎన్టీఆర్ బొమ్మకు పూలమాలలువేసి, కేకు కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరేడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదాం , మెట్ట శ్రీనివాస్ రెడ్డి, కార్మించి పెనుకొండయ్య, మర్రి బోయిన వెంకయ్య, సుంకర చెంచురామిరెడ్డి, మల్లవరపు వెంకట్రావు, గడ్డం నవీను ,పున్నెపల్లి శ్రీనివాసులు, కరేటి గోపాలు, ఏలియా, చిట్టా నాగరాజు, ఉప్పిరెట్ల రామారావు, రేగలగడ్డ బ్రహ్మయ్య, గంజి డేవిడ్, గంజి హరికృష్ణ పాల్గొని జయప్రదం చేశారు. అక్కడి నుండి బయలుదేరి ర్యాలీగాహైవే మీదున్న భోగినేని చెంచురామా నాయుడు కల్యాణ మండపంలో మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు.

## అమరావతిలో అద్దాలకు రూ.2,500 కోట్లు ఎస్సీ, ఎస్టీల పెన్షన్లకు మాత్రం నిధుల్లేవా?

### దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విమర్శ




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 28)

అమరావతిలో అద్దాల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్న కూటమి ప్రభుత్వం, ఎన్నికల హామీ మేరకు 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీలకు పెన్షన్లు మాత్రం అమలు చేయలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు విమర్శించారు. గురువారం అద్దంకి అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, రెండేళ్లు పూర్తవుతున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. మాల, మాదిగ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేశామని ప్రకటించినా ఒక్కరికి కూడా రుణాలు అందలేదని ఆరోపించారు.ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్ఎస్ఎఫ్ డిసి,వంటి పథకాల నిధులకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు అందడం లేదన్నారు.అమరావతి నిర్మాణం కోసం వేల కోట్ల అప్పులు తెస్తున్న ప్రభుత్వం, దళితుల సంక్షేమంపై నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ఇవ్వాల్సిన సహాయ నిధుల విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దళితులను మాల, మాదిగలుగా, హిందూ-క్రైస్తవులుగా విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని నీలం నాగేంద్రరావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, అంకం కిరణ్ కుమార్, ఎర్రమోతి నారాయణ, ఎర్రమల శ్రీను, గొల్ల అంజయ్య, బత్తుల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు ప్రస్తావన పుస్తక అవిష్కరణ




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 28)

చిన్నగంజాం వర్చువల్ మహానాడు కార్యక్రమంలో భాగంగా పర్చూరు నియోజకవర్గం చిన్నగంజాం మండలం క్లస్టర్ నెంబర్ 12 లో క్లస్టర్ ఇంచార్జ్ ఆసోది సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మహానాడు కార్యక్రమంలో పార్టీ చరిత్ర, ప్రభుత్వ విజయాలు లేదా వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఆశయాలకు సంబంధించిన మహానాడు ప్రస్తావన పుస్తకాన్ని చిన్నగంజాం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య చౌదరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోద వీరయ్య, ఆశోది సుబ్బారెడ్డి, దేవతోటి సుందర్‌రావు, ఆశోది బ్రహ్మారెడ్డి, యార్లగడ్డ లక్ష్మి, కోల్లి సురేష్‌రెడ్డి, విష్ణు, ఆసోది వెంకట అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనహృదయనేత తారక రాముడు

### ఉపకులపతి ప్రొఫెసర్ డివిఅర్ మూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో జనహృదయనేత తారక రాముడు జన్మదిన వేడుకలు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ఆదేశాల మేరకు విశ్వవిద్యాలయం కళాశాలలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ నిర్మలమణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఒక చారిత్రక అవసరం అని పార్టీ స్థాపించిన తర్వాత ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రమంతటా సుడిగాలి పర్యటన చేశారు. కాగా పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారానికి వచ్చి చరిత్రను తిరగరాసిన ఘనత సొంతం చేసుకున్నది. తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింది. పేదల కన్నీళ్లను, కష్టాలను చాలా దగ్గర నుంచి చూసిన ఎన్టీఆర్ పేదలకు ఒక పూటైన పట్టెడన్నం దొరికేటట్టు చేయడం కోసం రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించేందుకు సబ్సిడీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజలే దేవుళ్ళు - సమాజమే దేవాలయం అనే నినాదంతో సరిపెట్టుకోకుండా దాన్ని అక్షర సాక్షిగా అమలు చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ సోమశేఖర మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని ఆయన అంటుంటే సాక్షాత్తు ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు జనం మనోఫలకం పై ఎప్పటికీ నిలిచుంటారన్నారు. ఆయన ఎన్ని గంటలు మాట్లాడిన ఒక్క ఆంగ్ల పదం కూడా లేకుండా పూర్తిగా తెలుగులోనే ప్రసంగించేవారాని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ డీన్ సిడిసి డాక్టర్ కెవిఎన్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదులోని ట్యాంక్ బండ పై తెలుగు కవులు చారిత్రక పురుషుల విగ్రహాలను తెలుగు వెలుగుల పేరిట ప్రతిష్టింపచేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ ఎన్ నిర్మలమణి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనుడు, తెలుగు విశ్వవిద్యాలయాలను స్థాపించిన ఘనుడు, మహిళలకు ఆస్తి హక్కులను కల్పించి సమాజంలో వారికి గౌరవస్థానాన్ని కల్పించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఆంధ్రుల ఆరాధ్యదైవం తారక రామారావు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

ఆంధ్రుల ఆరాధ్యదైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా కొప్పోలు గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 500 మందికి అన్నదాన వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూపాయలు బియ్యం, మహిళలకు ఆస్తిలో సమానహక్కు ఇచ్చారనిదేశ రాజకీయాల్లో ఎందరో నేతలతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఎంపీ మాగుంట తెలిపారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తూ ఆయన పేరు నిలబెడుతూ సీఎం చంద్రబాబు కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారనంటం ఎన్టీఆర్ లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నడిపినేని భాస్కరరావు, 9వ డివిజన్ అధ్యక్షులు వడ్లమూడి మునీంద్ర, ఒంగోలు నగర బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డక చంద్రశేఖర్, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామి 13వ వార్షికోత్సవం

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

శ్రీ కోదండ రామస్వామి 13వ వార్షికోత్సవం పూజా కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావులు పాల్గొన్నారు. ఒంగోలులోని శ్రీ రామ్ నగర్ 8వ లైన్ లో కొలువై ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయం 13వ వార్షికోత్సవ సందర్భంగా 28, 29 తేదీల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా 28వ తేదీ గురువారం ఉదయం పంచామృత అభిషేకం, అలంకరణ, పెళ్లి కుమారుని సేవ, పూజా కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని పూజ లు నిర్వహించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ, ఎమ్మెల్యేని సత్కరించారు. అలాగే 29వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం, ప్రసాద వితరణ సాయంత్రం 5 గంటలకు నగర ఉత్సవ నిర్వహిస్తున్నట్లు కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, రామ్‌నగర్ భక్త బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, 15 డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, కమిటీ సభ్యులు, ఆలయ చైర్మన్ కవర్తపు రామ్మోహన్, వైస్ చైర్మన్ రావి అయ్యమ్మ, సెక్రటరీ చింత గింజల సుధాకర్‌రావు, జాయింట్ సెక్రెటరీ మల్లవరపు విజయ, మేడా చిరంజీవి, ఉమ్మా రావు, శివ నాగేష్, ముప్పా సుశీల, ట్రెజరర్ నారాయణరాజు, కార్యవర్గ సభ్యులు గడ్డం పోతురాజు, నెమలిదిన్నె సుబ్బలక్ష్మి, వాక శ్రీనివాస్‌రెడ్డి, నువ్వుల పున్నయ్య, చల్ల జయరామి రెడ్డి, గోనుగుంట శ్రీనివాసచారి, బొడ్డపాటి పద్మావతి, సుంకర రోహిణి, పిడికిటి అరుణ, షేక్ షకీల, కల్లగుంట వెంకాయమ్మ, జడ శంకరరావు, గోనుగుంట రామకృష్ణ, బోరుగడ్డ సురేష్, గొల్లపూడి సాయి కౌశిక్, గడ్డం పూర్ణచంద్ర, మన్నం వెంకట శేషయ్య, భక్తులు పాలపర్తి లక్ష్మీనారాయణ, యాలటూరి రవి, షేక్ సిద్ధిక్ (బబ్లు), తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)**

తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండలోని గంగినేని కళ్యాణ మండపంలో జరుగుతున్న క్లస్టర్ మహానాడు రెండవ రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండప ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, తెలుగు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ లబ్ధప్రతిష్ఠులని, ఆయన పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శనీయమని కొనియాడారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, నేడు నవశకాన్ని లిఖిస్తోందని పేర్కొన్నారు. ఆ మహానాయకుడి ఆశయాలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. మహానాడు రెండవ రోజు సంబరాలు వినుకొం డలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. నియోజకవర్గ నలు మూలల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో క్లస్టర్ల మహానాడుకి తరలివచ్చారు. వేడుకల ప్రాంగణాన్ని సందర్శించిన జీవీ ఆంజనేయులు అక్కడికి చేరుకున్న కార్యకర్తలతో కరచాలనం చేస్తూ, వారిని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించారు. నాయకులు, కార్యకర్తల కలయికతో మహానాడు సభ ప్రాంగణం అంతా జై తెలుగుదేశం నినాదాలతో హోరెత్తింది. కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ మహానాడు వేడుకలు విజయవంత మయ్యాయి.

## కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా

**రూ.5 లక్షల బీమా చెక్కులు అందజేసిన జీవీ ఆంజనేయులు**





**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, మే 28)**


నూజెండ్ల మండలం మూర్తిజాపురం గ్రామానికి చెందిన కొండమ్మ వజ్రగిరి, వినుకొండ మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిర్రా తిరుపాల్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు. అన్న ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేళ పార్టీ కోసం ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తలను స్మరించుకుంటూ, వారి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు

### ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 103 జయంతి సందర్భంగా గుంటూరు రోడ్‌లోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసిఎన్టీ రామారావు విగ్రహానికి, దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి దామచర్ల జనార్ధన్‌రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ సినీ రంగంలో కాకుండా రాజకీయ రంగంలో కూడా తనకంటూ ఒక ప్రఖ్యాతని చాటుకున్న వ్యక్తి ఎన్టీ రామారావును కొనియాడారు.



ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ పేదలకు కూడు గుడ్డ ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి కొద్దికాలంలోనే అధికార బాధ్యతలు చేపట్టిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు యువతరం కదలిరావాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల నుంచి జరుగుతున్న మహానాడులో మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా 7,50,000 మంది తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు వర్చువల్ మహానాడుకు హాజరయ్యారని అన్నారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జెడ్ శివప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, నగరపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బండారు మదన్, బి వెంకట్, పాలపర్తి లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ మహిళలు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బద్వేల్ మహానాడు విజయవంతం

### డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి


**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 28)**




బద్వేల్ పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహించిన మహానాడు కార్యక్రమం అపూర్వ ప్రజాదరణతో అత్యంత విజయవంతమైందని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి, మహానాడు పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, అశేష సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. బద్వేల్ మహానాడు ఇన్‌చార్జిగా సూర్యనారాయణరెడ్డిని ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, బద్వేల్ మహానాడు పరిశీలకులు తుగ్గలి నాగేంద్ర కు మంచూరు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు. అగ్రనాయకత్వ మార్గదర్శకత్వం, స్థానిక నాయకుల సమన్వయంతోనే ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయాన్ని సాధించిందని ఆయన కొనియాడారు.

**బద్వేల్ పై పసుపు జెండానే లక్ష్యం :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహానాడు విజయంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని అన్నారు. రాబోయే రోజుల్లో బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపు కోసం శ్రమించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు. తాము బద్వేల్ నియోజకవర్గంలో 12 క్లస్టర్లలో పోయిన ప్రతిచోట విశేష సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహానాడు కార్యక్రమానికి రావడం తమకు ఎంతో సంతోషకరమన్నారు, రాబోవు రోజుల్లో కూడా ఇలాగే పార్టీ కార్యకర్తలు నాయకులు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమ విశేషాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

పార్టీ శ్రేణులు, నాయకులు, మీడియా ప్రతినిధుల ఉమ్మడి సహకారంతోనే ఈ రెండు రోజుల కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి,వి,ఎన్ ప్రసాద్, లకిడి విజయభాస్కర్, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, కొంకుల రాంబాబు, రామకృష్ణ, రవి, రమణ, మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, అరవ శ్రీనివాసులురెడ్డి పల్లె రమేష్ రెడ్డి, పంగా శ్రీకాంత్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పమిడిపాడులో కథం తొక్కిన తెలుగు తమ్ముళ్లు



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 28)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలు అత్యంత ఆర్భాటంగా జరిగాయి. మేదరమెట్లలో జరిగిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్ జాగర్లమూడి జయకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి పైగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కథం తొక్కారు. తొలుత గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. జయ కృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు తో హోరెత్తించారు. గ్రామ వీధుల్లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయ కృష్ణ మాట్లాడుతూ తమ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు మరింత బలపడుతుందని అన్నారు. గ్రామంలో మెజార్టీ ప్రజల మద్దతు తమ పార్టీకే ఉందని జయ కృష్ణ స్పష్టం చేశారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపించామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కృపా నాగేశ్వరరావు, కనగాల వెంకటేశ్వర్లు, మీసేవ రమేష్, శ్రీధర్, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు గుండె చప్పుడు వినిపించిన మహానాడు వేదిక

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 28)**

మహానాడు వేదికపై పర్చూరు నియోజకవర్గంలోని దర్శి గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ యామయ్య చేసిన ప్రసంగం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రైతు జీవితంలోని కష్టాలు, నాగార్జునసాగర్ కుడికాలువ చివరి భూముల సమస్యలు, టీడీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన మార్పులను ఆయన భావోద్వేగంగా వివరించారు."రాత్రిళ్లు పాము ఉందా.. పుట్ట ఉందా అని భయపడుతూ నీటి కోసం పొలాలకు వెళ్లిన రోజులున్నాయి సార్.. వర్షాలు పడితేనే పంట పండేది.. లేకపోతే ఎండిపోయేది" అంటూ చిన్న సన్నకారు రైతుల పరిస్థితిని వివరించారు. గ్రామానికి తాగునీటి ఇబ్బందులు, సాగునీటి కష్టాలు ఎంత తీవ్రంగా ఉండేవో సభ దృష్టికి తీసుకువచ్చారు.

**లోకేశ్ చొరవతో మారిన పరిస్థితులు....**

నారా లోకేశ్ గ్రామానికి వచ్చి రైతుల బాధలను తెలుసుకుని చలించిపోయారని, ఆయన చొరవతో 130 జలశిరి బోర్లు, 8 చెక్‌డ్యామ్‌లు నిర్మించడంతో పాటు సాగర్ కాలువల పూడిక తొలగించి ప్రతి ఎకరాకు నీరు అందేలా చేశారని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరిగి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాయని చెప్పారు.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు రైతులకు ఊరట...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి రైతులకు భరోసా కల్పించిందని, రాజముద్రతో పాస్‌బుక్కు అందించడం చంద్రబాబు దూరదృష్టికి

**రాముడు కావాలా.. రావణాసురుడు కావాలా..?**
**జగన్ పాలనపై మాజీ సర్పంచ్ యామయ్య ధ్వజం**
**రైతు కష్టాలు, టీడీపీ హయాంలో వచ్చిన మార్పులను భావోద్వేగంగా వివరించిన యామయ్య**
**మహానాడు వేదికపై ఎమ్మెల్యే "ఏలూరి మా రైతులకు వరం" అంటూ భావోద్వేగ ప్రసంగం**



నిదర్శనమన్నారు.జగన్ పాలనపై విమర్శలుపట్టిసీమను నిర్లక్ష్యం చేయడం, రైతుల ధాన్యానికి నెలల తరబడి డబ్బులు చెల్లించకపోవడం జగన్ ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తోందని పేర్కొన్నారు.

**రైతుకు అండగా పసుపు జెండా....**

టీడీపీ ప్రభుత్వం రైతులకు రూ.20 వేల పెట్టుబడి సాయం, 9 గంటల ఉచిత విద్యుత్, ట్రాక్టర్లు, డ్రిప్ పైపులు, స్ప్రింకర్లు వంటి సబ్సిడీ పరికరాలు అందించిందన్నారు. పొగాకు రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టి ఆదుకుందని చెప్పారు.

**ఎమ్మెల్యే ఏలూరి పై ప్రశంసలు....**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై యామయ్య ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు."ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మా రైతులకు వరం. ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నాం అంటే అది మా అదృష్టం. ప్రజలకు ఆయన చేసే మంచి అమోఘం. ప్రతి సమస్యను తన సమస్యగా తీసుకుని పరిష్కరిస్తున్నారు. అలాంటి మంచి వ్యక్తిని మాకు ఇచ్చినందుకు పార్టీ నాయకత్వానికి పాదాభివందనం చేస్తున్నాను అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు.

**2029లో మళ్లీ చంద్రన్న ప్రభుత్వమే....**

చివరగా రాముడు కావాలా...రావణాసురుడు కావాలా... రైతన్నలే నిర్ణయించాలి. 2029లో మళ్లీ చంద్రన్న ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి అంటూ పిలుపునిచ్చారు. యామయ్య ప్రసంగానికి మహానాడు సభలో హాజరైన నాయకులు, రైతులు నుంచి ఘన స్పందన లభించింది.

# ప్రజా పోరాటాల ద్వారానే మోడీ ప్రభుత్వ కుట్రలను ఎండగడుతాం

## సిపిఐ జాతీయ కార్యదర్శులు రాజా, కే రామకృష్ణ







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 28)

ప్రజా పోరాటాల ద్వారానే మోడీ ప్రభుత్వ కుట్రలను ఎండగడుతాం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యదర్శిలు అని రాజా, కే రామకృష్ణ పిలుపునిచ్చారు. ఒంగోలులోని స్థానిక మల్లయ్య లింగం భవనంలో బి కే యం యు జాతీయ కౌన్సిల్ సమావేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, జిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెమినార్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 రాష్ట్రాల నుంచి బికేఎంయు ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సెమినార్‌కు బికేఎంయు జాతీయ అధ్యక్షులు పెరియార్ స్వామి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి అని రాజా, కే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అనిరాజా మాట్లాడుతూ కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, స్థితిగతులపై దాడులు నిర్వహిస్తూ దేశంలో పేదలను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ అధికారంలోకి రాకముందు ఈ దేశంలో పేద ప్రజల సమస్యలు నాకు తెలుసునని పేదరికం, నిరుద్యోగం, లేకుండా చూస్తానని ,లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన వెంటనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వచ్చారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో ఏడాదికి 4.65 లక్షల కోట్ల నిధులు కేటాయించవలసిన దాన్ని తగ్గిస్తూ అరకొర నిధులు కేటాయించి ఆ చట్టాన్ని రద్దు చేసే స్థాయికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. దాని స్థానంలో జిరామ్‌జి చట్టాన్ని తీసుకురావడం వల్ల పేదలకు ఉపాధి దూరమవుతుందని తెలిపారు.ఇప్పటికే పేదలకు 100 రోజులు పని దినాలు కల్పించవలసి ఉండగా కేవలం 50 రోజులు మాత్రమే కల్పిస్తున్నారని అన్నారు. దీనికి కూడా కూలి డబ్బులు సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే జి రామ్ జి చట్టం వల్ల పేదలకు ఉపాధి మరింత దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. పొమ్మనలేక పొగ పెట్టినట్లు చట్టాన్ని పేదలకు దూరం చేసేందుకు మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత పేదలకు విద్య ,వైద్యం, ఆరోగ్యం దూరమయ్యాయని అన్నారు. మరోపక్క గిరిజనులు, దళితులు ,మైనార్టీల, పైన దాడులు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఆవేదన చేశారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని పేదల జీవితాలతో చలగాటం ఆడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా దేశంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, అందరూ ఐక్యంగా గ్రామీణ జాతియ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని సూచించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొస్తుందంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ చట్టాన్ని కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ చట్టం అడుక్కుంటే రాలేదని, పోరాడి సాధించుకున్నామని అన్నారు. మోదీ వచ్చి పేదల నోటి కాడ అన్నం లాక్కుంటామంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. జి రాంజీ చట్టం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక గుదిబండగా మారుతుందని తెలిపారు . దేశంలో 40 శాతం మంది గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా జోనోపాధి పొందుతున్నారన్నారు. 23 సంవత్సరాలు నుండి ఈ చట్టం కొనసాగుతుంటే ఇప్పుడు ఈ చట్టాన్ని సమాధి చేస్తాం కొత్త చట్టాన్ని తీసుకొస్తాం అని ఎందుకు చెప్తున్నారని ప్రశ్నించారు. కొత్త చట్టం తీసుకొచ్చేటప్పుడు ఎందుకు తీసుకొస్తున్నాము దీనివల్ల ప్రజలకు జరిగే ప్రయోజనం ఏమిటో ప్రభుత్వం ఎందుకు చెప్పటం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పేదవర్గాలకు, కార్మిక, వర్గానికి వ్యతిరేకంగా తీసుకొస్తున్న చట్టాలపై రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ ,లు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పై స్పందించాలని డిమాండ్ చేశారు. జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా ఆగస్టు 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి సెప్టెంబర్ 15 తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా ప్రకటించారు. దేశంలో రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు పెరుగుతున్నాయని తద్వారా నిత్యవసర ధరలు పెరిగి పేద వర్గాల జీవనస్థితిగతులపై పెను భారం పడుతుందని ఆవేదనత్వం చేశారు. మరోపక్క కేరళలో మాజీ సీఎం, సిపిఎం పలిట్ బ్యూరో సభ్యులు విజయన్ పై ఈడి దాడులు చేయించి వారి ప్రతిష్టను భ్రష్టు పట్టించాలని బిజెపి చూసిందన్నారు. అయితే ఈడి దాడుల్లో ఎలాంటి ఆస్తులు ఉన్నట్లు తేలక పోవటంతో చేతులు ముడుచుకున్నారని తెలిపారు. దేశంలో బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడే వారిపై ఈడీ దాడులు చేయించడం సిబిఐ ఎంక్వయిరీ వేయించటం, వారిని వేధింపులకు గురి చేయటం పరిపాటిగా మారిందన్నారు. భవిష్యత్తులో బిజెపికి ,ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. బికేఎంయు కు మద్దతుగా సిపిఐ, సిపిఐప్రజా సంఘాలు అన్ని కలిసి,ఇతర రాజకీయ పక్షాలును, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. పేదలకు పొట్ట కొట్టే జి రామ్ జి చట్టానికి వ్యతిరేకంగా ముందుకు రావాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు పేద వర్గాల దగ్గరికి వెళ్లి వారిలో జి రామ్ జి చట్టం వల్ల కలిగే నష్టాన్ని వివరిస్తూ ఉద్యమంలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో కూడా బికేఎంయు ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం నింపి ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్సీ బికేఎంయు గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ వెంకట్రావు మార్కాపురం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభం ముందు ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, పాత చట్టాన్ని కొనసాగించాలని తీర్మానం చేసారు.

## కొరిశపాడులో హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్







(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 28)

మండలంలోని మేదరమెట్ల ఎస్బి కన్వెన్షన్ హాల్లో గురువారం నిర్వహించిన హైబ్రిడ్ మహానాడు-2026 కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాల్లో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.హైబ్రిడ్ మహానాడులో పాల్గొన్న తెలుగు మహిళలను మంత్రి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి మహానాడు కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనం చేసి వారితో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మద్దిరాల గంగాధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 28)

ఎన్టీఆర్ ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకెళ్ళాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని సెవెన్ హిల్స్ హోటల్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడన్నారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెదేపాకు ప్రజలంతా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా ప్రాంత అభివృద్ధికి తెదేపా నిరంతరం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ పథకాలు పేదల ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, బీసీసెల్ అధ్యక్షులు పిన్నిక శివ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నివాళి





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 28)

స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఆయనకు ఘనంగా నివాళులర్పించాయి. కందుకూరు పట్టణంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణి రెడ్డి, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్‌లో అంటరాని అరాచకం పై నీలం నాగేంద్ర ఆందోళనలతో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

### ఒంగోలు పట్టణంలో అగ్రకులాలు కొనసాగిస్తున్న అస్పృశ్యతపై త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తాం

### దళిత నేత నీలం వెల్లడి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

జిల్లా కేంద్రమైన ఒంగోలులో అపార్ట్మెంట్లలో కొనసాగుతున్న కుల వివక్ష అస్పృశ్యతల పై త్వరలో ఒంగోలు అంబేద్కర్ భవన్లో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. గురువారం సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఒంగోలు మంగమూరు రోడ్డులో ప్రగతి నగర్ లోని ఎమ్మెస్సార్ అపార్ట్మెంట్లో కమ్మ సేవా సంఘం వారు అత్యధికంగా నివసించే ఎమ్మెస్సార్ అపార్ట్మెంట్లో ఫ్లాట్ నెంబర్ 602ను 49 లక్షల రూపాయలకు కొనుగోలు చేశాడన్నారు. కొన్నప్పటినుండి ఆ అపార్ట్మెంట్లో నివసించే కమ్మ కులస్తులందరూ మాల మాదిగలు ఈ అపార్ట్మెంట్లో ఉండటానికి వీలు లేదు అంటూ అడుగడుగునా దళితుడైన తిరుపతి స్వామిని అతని కుటుంబ సభ్యులను వేధించారు, అవమానించారు, బెదిరించారు. అపార్ట్మెంట్ ఖాళీ చేసి వెళ్ళకపోతే అంతు చూస్తామని . అన్యాయం అని అడగటానికి వెళ్లిన స్వామి బంధువులను కూడా కులం పేరుతో తిట్టి అవమానించి బెదిరించారు.


అపార్ట్మెంట్లో జరుగుతున్న అరాచక అంటరాని అమానుష ఘటనపై తిరుపతి స్వామి ఒంగోలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒంగోలు తాలూకా సిఐ విజయ్ కృష్ణ మహిళ ఎస్సై ను విచారణకు పంపించగా కమ్మ కుల కండకావరంతో మహిళ ఎస్సై యాస్మిన్ పైనే కాక తరువాత వెళ్లిన సెక్టార్ ఎస్సై చౌడయ్య పైన కూడా తిరగబడ్డారు. మీకు చేతనైంది మీరు చేసుకోండి ఒంగోలు ఎమ్మెల్యే మాకు అండగా ఉన్నారు ప్రభుత్వం మాది మీరు మమ్మల్ని ఏమీ చేయలేరు అంటూ రంకెలేశారు. తరువాత అపార్ట్మెంట్లో జరుగుతున్న కమ్మ కుల అంటరానితనం వికృత ఘటనపై తాము ఒంగోలు తాలూకా సిఐ కృష్ణను కలిసి ఎస్సీ ఎస్టీ కేసు కట్టాలని డిమాండ్ చేశామన్నారు. సదరు మహిళలు కౌంటర్ కేసు పెట్టే అవకాశం ఉందని మీరు వాళ్లతో మాట్లాడవద్దని తాను స్వయంగా వెళ్లి అపార్ట్మెంట్ మహిళలతో మాట్లాడారు. తాలూకా సిఐ విజయ్ కృష్ణ రాజీకి చేసిన ప్రయత్నాలు కూడా కమ్మ సేవా సంఘం సభ్యులు మలినేని సత్యవతి గ్యాంగ్ లెక్క చేయలేదు. అంతట తాలూకా సిఐ విజయ్ కృష్ణ సెలవు పై వెళ్ళగా తాలూకా ఇన్చార్జి రూరల్ సీఐ శేషగిరిరావు అను మరో సీఐ రెండు వారాల నుండి కేసు కట్టకుండా ఖాకి కథలు చెప్పారన్నారు. ఎట్టకేలకు బుధవారం తాలూకా పోలీస్ స్టేషన్ ముందు జరిగిన నీలం నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన దళితుల ఆందోళనలతో తప్పనిసరి పరిస్థితిలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో క్రైమ్ నెంబర్ 292/26 ఎస్సీ ఎస్టీ కేసు కమ్మ సేవా సంఘం నాయకురాలు మలినేని సత్యవతి మరో నలుగురిపై కేసు నమోదు అయిందన్నారు. ఒంగోలు పట్టణంలోని అపార్ట్మెంట్లో మరియు బాడుగ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న అంటరానితనం కుల వివక్ష అగ్రకుల అరాచకాలపై ఒంగోలు అంబేద్కర్ భవన్లో జూన్ మొదటి వారంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, వేలూరు శ్రీనివాసరావు, ఎర్రమల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# మహానాడు పండుగలా మారిన పర్చూరు

ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో
12 క్లస్టర్లలో ఘనంగా మహానాడు వేడుకలు
ఎన్టీఆర్ జయంతి ఉత్సాహం
పసుపుమయమైన గ్రామాలు





(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 28)

పర్చూరు తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు పర్చూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో ఆరు మండలాల పరిధిలోని 12 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రెండో రోజు గురువారం వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు, కేఎస్ఎస్ సభ్యులు, బూత్ కమిటీలు, యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలు జారీ చేయడంతో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. ఆయా ప్రాంగణాల్లో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసి మహానాడు సభలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేలా చర్యలు తీసుకున్నారు. కార్యకర్తలకు ప్రత్యేక భోజన సదుపాయాలు కల్పించడంతో పాటు పసుపు జెండాలు, తోరణాలతో వేడుక ప్రాంగణాలను అలంకరించారు. మార్టూరు మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం మహానాడు వేడుకలకు కేంద్ర బిందువుగా మారింది. అక్కడ జరిగిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఏలూరి హాజరై పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి క్లస్టర్‌లో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలుమహానాడు సందర్భంగా ఎన్టీఆర్ జన్మదినోత్సవ వేడుకలను కూడా ఊరు వాడ తేడా లేకుండా ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మండలాల వారీగా సందడిమార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం మండలాల్లోని అన్ని క్లస్టర్లలో మహానాడు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రతి ప్రాంతంలో తెలుగు తమ్ముళ్ల రాకతో వేడుక ప్రాంగణాలు కళకళలాడాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహానాడు వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## అనమనుమూరులో భారీ బైక్ ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 28)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు అనమనమూరు గ్రామంలో అత్యంత ఆర్భాటంగా జరిగాయి. మేదరమెట్లలో జరిగిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జంపు హరిబాబు ఆధ్వర్యంలో సుమారు వంద మందికి పైగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కథం తొక్కారు. హరిబాబు నాయకత్వం వర్థిల్లాలి అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో తమ గ్రామంలో అభివృద్ధి పరిగెడుతుందని అన్నారు. టిడిపి కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమ యువ నేత టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని హరిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# పార్టీని కాపాడాం..ఇప్పుడు రాష్ట్రాన్ని నిర్మించాలి

మహానాడు వేదికపై ఎమ్మెల్యే ఏలూరి ఆలోచనాత్మక ప్రసంగం
దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం
రాజకీయాలకు అతీతంగా దేశ ప్రయోజనాల కోసం పనిచేసిన పార్టీ టీడీపీ
అధికారంలో అహంకారం కాదు.. బాధ్యత పెరగాలి
"నా దేశం...నా బాధ్యత" అంశం పై
ఆకట్టుకున్న సందేశం మహానాడు వెతికిపై ఎమ్మెల్యే ఏలూరి

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే 28)

తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు వేదికపై "నా దేశం.. నా బాధ్యత" అనే అంశంపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన ప్రసంగం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర, తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లో పోషించిన చారిత్రాత్మక బాధ్యత, కార్యకర్తల కర్తవ్యాలు, సోషల్ మీడియా యుగంలో రాజకీయాల మారుతున్న స్వరూపం, యువత భవిష్యత్తు, నారా లోకేష్ నాయకత్వం వంటి అనేక అంశాలపై ఆయన విస్తృతంగా మాట్లాడారు."తెలుగు జాతీయ తెలుగు జాతి ఆత్మగౌరవానికి చిరునామా అయిన మహానాడు వేదిక అన్నారు.మహానాడు కేవలం పార్టీ సమావేశం కాదని, తెలుగు జాతి భవిష్యత్ దిశను నిర్ణయించే ఆలోచనల వేదిక అని పేర్కొన్నారు.

**స్వాతంత్ర్యం వారసత్వం.. బాధ్యత కూడా వారసత్వమే....**

స్వాతంత్ర్యం మనకు వారసత్వంగా వచ్చినప్పటికీ, అది అనేకమంది మహనీయుల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. దేశ నిర్మాణ బాధ్యత కూడా ప్రతి భారతీయుడిపై ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పిన "నా దేశం.. నా బాధ్యత" అనే భావనను ప్రస్తావిస్తూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. వాటిని అందిపుచ్చుకుని భారతదేశం అద్భుతమైన శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఆ అభివృద్ధి ప్రక్రియలో తెలుగు జాతి కూడా కీలక పాత్ర పోషించాలని మహానాడు ఆకాంక్షిస్తోందన్నారు.

**దేశ రాజకీయాల్లో టీడీపీ పాత్ర విశిష్టం...**

ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయ చరిత్రలో ఎన్నో సంచలనాత్మక మార్పులకు నాంది పలికిందని ఏలూరి గుర్తుచేశారు. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో దేశంలో అస్థిర ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు రాజకీయ స్థిరత్వాన్ని ఇచ్చిందన్నారు. కేవలం ప్రాంతీయ పార్టీగానే కాకుండా దేశ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జాతీయ రాజకీయాలకు నాయకత్వం వహించిన పార్టీ టీడీపీ అని వ్యాఖ్యానించారు."ఒకప్పుడు ఢిల్లీ నుంచి ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉండాలో నిర్ణయించేవారు. కానీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఢిల్లీలో ఎవరు ప్రధానమంత్రి కావాలో నిర్ణయించే స్థాయికి ప్రాంతీయ పార్టీల పాత్ర పెరిగింది. అది తెలుగు జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. రాజకీయ లాభనష్టాలను పక్కనపెట్టి దేశ ప్రయోజనాలను ముందుగా గమనిస్తూ పనిచేసిన పార్టీ తెలుగుదేశమని స్పష్టం చేశారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి...**

దేశాభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఏలూరి పేర్కొన్నారు. దేశానికి సైనికుడు ఎంత ముఖ్యమో, రైతు కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. దేశానికి అన్నం పెట్టే రైతు అద్భుతంగా పంట పండించడం కూడా దేశభక్తే అని పేర్కొన్నారు. నిజాయితీగా పన్నులు చెల్లించే వ్యాపారి, టెక్నాలజీని అందిపుచ్చుకునే యువత, కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించే ఉద్యోగి, కుటుంబ విలువలను కాపాడే గృహిణి, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయుడు, రోడ్డు మీద చెత్త వేయని పౌరుడు, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసే ఓటరు.. వీరందరూ దేశ నిర్మాతలేనని అన్నారు. టీడీపీ కార్యకర్తలు సమాజానికి అంకితభావంతో పనిచేసేవారు. తెలుగుదేశం పార్టీలోని నాయకులు, కార్యకర్తలు సమాజం పట్ల బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తున్నారని ఏలూరి పేర్కొన్నారు. నిజాయితీ, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో తమ తమ రంగాల్లో నైపుణ్యం సాధిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని కొనియాడారు. అలాంటి వ్యక్తుల సమూహమే ఈ రోజు తెలుగుదేశం పార్టీ అని అన్నారు.


**చంద్రబాబు దార్శనికత పై ప్రశంసలు....**

తెలుగు జాతి ఉన్నతికి ఐదు దశాబ్దాలకు పైగా కృషి చేస్తున్న దార్శనిక నాయకుడు చంద్రబాబు నాయుడని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఆయన విధానాలు, ఆలోచనలు, ముందుచూపు, కష్టం వల్లే తెలుగు జాతి దేశంలో ఒక ఉన్నతమైన జాతిగా గుర్తింపు పొందుతోందన్నారు.

**పార్టీని కాపాడాం.. ఇప్పుడు రాష్ట్రాన్ని నిర్మించాలి...**

గత ఐదేళ్లు పార్టీని కాపాడేందుకు పోరాటం చేశామని, ఇప్పుడు రాష్ట్ర నిర్మాణం చేసే సమయం వచ్చిందని ఏలూరి కార్యకర్తలకు సూచించారు."గతంలో మన బాధ్యత పార్టీని కాపాడటం. ఇప్పుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లటం" అని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆవేశం అవసరమైతే, అధికారంలో ఉన్నప్పుడు ఆలోచన అవసరమని స్పష్టం చేశారు.




**రాజకీయం ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌ల పైకి వచ్చింది...**

గతంలో రాజకీయాలు రోడ్లపై జరిగేవని, ఇప్పుడు మొబైల్ స్క్రీన్‌లపైకి వచ్చేశాయని పేర్కొన్నారు. అందువల్ల కార్యకర్తలు మరింత అప్రమత్తంగా, పరిపక్వతతో వ్యవహరించాలని సూచించారు."మన మాటల్లో స్పష్టత ఉండాలి. సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలతో వినయంగా ఉండాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెంచాలి" అని పిలుపునిచ్చారు.ప్రజలు కేవలం ఓట్లు మాత్రమే ఇవ్వలేదని, రాష్ట్ర భవిష్యత్తునే తమ చేతుల్లో పెట్టారని వ్యాఖ్యానించారు.

**అధికారంతో రావాల్సింది అహంకారం కాదు బాధ్యత...**

కష్టకాలంలో పార్టీని నిలబెట్టిన కార్యకర్తలు, ఇప్పుడు అభివృద్ధి కాలంలో రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఏలూరి సూచించారు. అధికారంతో రావాల్సింది అహంకారం కాదు.. బాధ్యత పెరగాలి అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త నా గ్రామం నా బాధ్యత.. నా రాష్ట్రం నా బాధ్యత.. నా దేశం నా బాధ్యత" అనే భావనతో ముందుకు సాగాలని ఏలూరి పిలుపునిచ్చారు.

**లోకేష్ నాయకత్వం పై విశ్వాసం...**


ఈ మహానాడుకు ఓ ప్రత్యేకత ఉందని, నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి మహానాడు ఇదేనని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. లోకేష్ యువత భాషను అర్థం చేసుకున్న నాయకుడని, విమర్శలు వచ్చినా వెనక్కి తగ్గకుండా ప్రజల్లోనే ఉన్నారని కొనియాడారు. యువగళం పాదయాత్ర కేవలం నడక యాత్ర కాదు... యువత గుండె చప్పుళ్లను అర్థం చేసుకున్న యాత్ర. కార్యకర్తల గుండెల్లో ధైర్యాన్ని నింపిన యాత్ర. ప్రజల బాధలను దగ్గరగా చూసిన యాత్ర అని అభివర్ణించారు. 40 ఏళ్ల తెలుగుదేశం పార్టీకి మరో 40 ఏళ్ల భవిష్యత్తును నారా లోకేష్ రూపంలో అందించిన యాత్ర యువగళమని పేర్కొన్నారు. చివరగా స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలు, చంద్రబాబు నాయుడు ఆకాంక్షలను రాబోయే తరాలకు అందించే బాధ్యతను నారా లోకేష్ సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కార్యకర్తల అంకితభావం భేష్ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందనలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)



ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం నెల్లూరులో నిర్వహించాల్సిన మహానాడును 'హైబ్రిడ్ మహానాడు'గా మార్చి, డిజిటల్ పద్ధతిలో క్లస్టర్ స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించింది. వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 13 క్లస్టర్లలో మహానాడు వేడుకలు తొలిరోజు విజయవంతంగా నిర్వహించగా, రెండో రోజు వేడుకల్లో భాగంగా అన్న నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని నూజెండ్ల, అయినవోలు, ముప్పాళ్ళ, ఈపూరు క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమాలను ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సందర్శించారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, శివయ్య స్తూపం సెంటర్ లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహాలకు జీవి ఆంజనేయులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అన్న నందమూరి తారక రామారావు సేవలను పార్టీ స్థాపన పార్టీ సిద్ధాంతాలు ఆశయాలను ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు కార్యకర్తలకు గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించి, అభినందించారు. ఈ మహానాడు వేదికలుగా క్లస్టర్లలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక నాయకత్వంతో జీవి ఆంజనేయులు విస్తృతంగా చర్చించారు. పార్టీ జాతీయ నాయకత్వం పిలుపుమేరకు తొలిసారి హైబ్రిడ్ విధానంలో చేపట్టినప్పటికీ, క్లస్టర్ ఇంచార్జీలు, నాయకులు బాధ్యతగా తీసుకుని రెండు రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని, కార్యకర్తల అంకితభావానికి ఈ మహానాడే నిదర్శనమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ఆయా క్లస్టర్ ఇంచార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## నేడు వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో చీఫ్ విప్ 'జీవీ' ప్రజా దర్బార్




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)

పట్టణ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జీవీ ఆంజనేయులు స్వయంగా ప్రజల నుండి అర్జీలు, ఫిర్యాదులను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో వినుకొండ పురపాలక సంఘ పరిధిలోని ఆయా శాఖల అధికారులు కూడా పాల్గొననున్నారు. వినుకొండ పట్టణంలోని అన్ని వార్డుల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పట్టణ ప్రజలు ఈ ప్రజా దర్బార్‌కు హాజరై తమ సమస్యలను దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అధికారులతో చర్చించి తక్షణమే కృషి చేస్తానని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# "మహానాడు" చరిత్రలో నిలిచి పోతుంది

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
## 5వ స్థానంలో నిలిచిన వినుకొండ






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 28)**

తెలుగుదేశం పార్టీ వార్షిక పండుగ 'మహానాడు 2026' చారిత్రాత్మక విజయ సాధనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు శ్రేణులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ ఏడాది మహానాడు అనేక నూతన రికార్డులకు, విధానపరమైన విప్లవాలకు వేదికగా నిలిచిందని ఆయన కొనియాడారు. పశ్చిమాసియా సంక్షోభం దృష్ట్యా ఇంధన పొదుపు, ఖర్చుల నియంత్రణ కోసం మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్, డిజిటల్ పద్ధతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ హైబ్రిడ్ వేడుకలను నిర్వహించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలోనే తొలిసారిగా సరికొత్త సాంకేతికతతో, హైబ్రిడ్ విధానంలో ఈ మహానాడును నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లస్టర్ల వారీగా ఏకంగా 17.5 లక్షల మంది ప్రజలను, కార్యకర్తలను ఒకేసారి అనుసంధానిస్తూ లైవ్ కనెక్టివిటీ ద్వారా ఈ వేడుకను విజయవంతం చేశామని తెలిపారు. ఇంత భారీ ఎత్తున డిజిటల్ నెట్‌వర్క్‌తో రాజకీయ పండుగను నిర్వహించడం కచ్చితంగా గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంటుందనే నమ్మకం తనకు ఉందని, రాజకీయ చరిత్రలోనే ఈ మహానాడు నిలిచిపోతుందని జీవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక జరిగిన మొదటి మహానాడు ఇదేనని, ఆయన సారథ్యంలో ఈ వేడుక అపూర్వ విజయం సాధించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరాముడికి 'భారతరత్న' ఇవ్వాలని మహానాడులో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ మహానాడు పూర్తిగా మహిళా సాధికారతకు, 'స్త్రీ శక్తి' థీమ్‌కు అంకితమైందని జీవీ ఆంజనేయులు వివరించారు. ఆడబిడ్డలకు గతంలోనే ఆస్తి హక్కు ఇచ్చి, నేడు రాజకీయ హక్కు కల్పించిన ఘనత టీడీపీదేనని చెబుతూ.. రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని లోకేష్ చేసిన సంచలన ప్రకటనను ఆయన స్వాగతించారు. సాధారణ టీచర్‌గా ఉన్న అనితని హోం మంత్రిని చేసిన చరిత్ర టీడీపీదని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న మాధవి, కళావతి, శిరీష, వసుంధర అనే నలుగురు సామాన్య మహిళా కార్యకర్తలను, అలాగే సామాజిక సమతుల్యతలో భాగంగా తొలిసారి ఒక ట్రాన్స్‌జెండర్ ప్రతినిధిని వేదికపైకి పిలిచి ప్రసంగించే అవకాశం కల్పించడం టీడీపీ నాయకత్వ ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. "నాయకులు వస్తుంటారు, పోతుంటారు.. కానీ కార్యకర్తలే శాశ్వతం. పోటీతత్వం టీడీపీ రక్తంలోనే ఉంది, కార్యకర్తలకు ఆకాశమే హద్దు" అని వ్యాఖ్యానించిన ఆయన, కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు ఇన్సూరెన్స్ ఖర్చు చేశామని వెల్లడించారు. రాష్ట్ర విభజనతో హైదరాబాద్‌ను కోల్పోయి నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కూటమి ప్రభుత్వం మళ్లీ అమరావతి రూపంలో ఊపిరి పోస్తోందని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. అప్పులు చేసి సంక్షేమం ఇవ్వడం గొప్ప కాదని, పి 4 ద్వారా ప్రతి పేద కుటుంబాన్ని 'బంగారు కుటుంబం'గా మార్చి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. 'ఒక కుటుంబం – ఒక వ్యాపార వేత్త ' విధానంతో పాటు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటం వంటి అధునాతన సాంకేతికతను జోడించి ఆలోచనలను లాజికల్ ప్లాన్లుగా మారుస్తున్నామని తెలిపారు. కేవలం 23 నెలల్లో 23 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, మెగా డీఎస్సీపై తొలి సంతకం దీనికి నిదర్శనమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, బురద జల్లినా అధిగమించి ముందుకు సాగుతున్నామని, రాబోయే 2029 నాటికి జీఎస్‌డీపీని రెట్టింపు చేసి, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు చంద్రబాబు ప్రకటించిన '10 సూత్రాల' రోడ్‌మ్యాప్ అద్భుతమైనదని కొనియాడారు. రాష్ట్రంలో 65 శాతం రిజర్వాయర్ నీటి లభ్యత సాధించడంతో పాటు, పవర్ హబ్‌గా మారుతున్న ఏపీలో ప్రతి ఇంటికి, ప్రతి చేనుకు సోలార్ ప్రాజెక్టులను అనుసంధానిస్తున్నామని, అన్ని ప్రభుత్వ సేవలను చేరవేసేందుకు 'వాట్సాప్... గవర్నన్స్' పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకొస్తున్నామని జీవీ ఆంజనేయులు వివరించారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తిప్పికొడుతూ.. నిజమైన ప్రజా పండుగ ఎలా ఉంటుందో ఈ రెండు రోజుల మహానాడు నిరూపించిందన్నారు.

**వినుకొండ నియోజకవర్గానికి 5వ స్థానం..**

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,875 డిజిటల్ క్లస్టర్ కేంద్రాల ద్వారా జరిగిన మహానాడు వీక్షణ మరియు కార్యకర్తల భాగస్వామ్య డిజిటల్ రికార్డులో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రస్థాయిలోనే 5వ స్థానంలో నిలిచి తన రికార్డును చాటుకుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గర్వంగా ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,875 క్లస్టర్ల పరిధిలో ఏకంగా 17.50 లక్షల మంది పార్టీ శ్రేణులు మహానాడు లో బాగస్వాములు అవటం శుభ పరిణామమని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. మహానాడు విజయవంతం లో వినుకొండ నియోజకవర్గం టీడీపీ శ్రేణులు అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అపూర్వ ఘనత సాధించడానికి నిరంతరం శ్రమించిన క్లస్టర్ ఇంచార్జిలు, పార్టీ నాయకులు మరియు క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన కార్యకర్తలను ఆయన పేరుపేరునా అభినందించారు. పార్టీ అధినేతలు మరియు ముఖ్య నాయకులు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే జోష్‌ను కొనసాగిస్తూ, కూటమి విజయమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నందమూరి తారక రామారావుకు నివాళులర్పించిన పోతినేని శ్రీనివాసరావు









**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, మే 28)**

సంతనూతలపాడు నియోజకవర్గానికి సంబంధించిన వర్చువల్ మహానాడు త్రోవగుంట దగ్గర విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్ లో రెండో రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండల సీనియర్ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన కొద్ది కాలంలోనే అధికార బాధ్యతలు చేపట్టిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువతరం ముందుకు కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, మదనపల్లి శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, నల్లూరి శ్రీనివాసరావు, తదితర నాయకులు ఉన్నారు. అనంతరం మద్దిపాడు మండలంలోని క్లస్టర్ 8 లో మహానాడు ముగిసిన తర్వాత సీనియర్ టిడిపి నాయకులకు సత్కారం చేశారు. మద్దిపాడు మండలం నాయకులు పోతినేని శ్రీనివాసరావుని సత్కరించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవుట్‌డోర్ జిమ్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 28)**

పట్టణంలోని ఎస్వీకేపీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎస్వికెపి కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో అవుట్డోర్ జిమ్, 900 మీటర్ల వాకింగ్ ట్రాక్ను ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం ఉదయం అవుట్‌డోర్ జిమ్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కళాశాలలోని వాకింగ్ ట్రకును కళాశాల యాజమాన్యం అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాథం ప్రారంభించారు. వాకింగ్ చేసిన వారు జిమ్మును ఉపయోగించుకుని వారు విశ్రాంతి తీసుకొనేందుకు ప్రజల సహకారంతో 25 బల్లలను కూడా ఏర్పాటు చేశారు. ఈ బల్లలను ప్రముఖ పారిశ్రామికవేత్త ఎస్ పరమేశ్వరరెడ్డి ప్రారంభించారు. జిమ్మును ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం జిమ్ములోని ప్రతి ఎక్విప్మెంట్ యొక్క పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకై సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వాకర్స్ అసోసియేషన్ అభినందించారు. ఎంతో పేరు ప్రఖ్యాతలు కల ఈ కళాశాల యొక్క అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు. ఇంత విస్తారమైన ప్రాంగణంలో వున్న ఈ కళాశాలలో ఒక మహిళ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా కళాశాల యాజమాన్యమానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచన చేశారు. జిల్లా కేంద్రమైన మార్కాపురాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిచేసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అనేకమందికి వైద్య, విద్యా ఉపాధి సౌకర్యాలు కలగజేయడానికి తమ పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు చేయూతనిస్తారని తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మార్కాపురంలో మెడికల్ కాలేజీ కూడా ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. కళాశాల ప్రెసిడెంట్ యక్కలి కాశీ విశ్వనాథం మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారాలతో కళాశాలను ఇంకా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఈ కళాశాలలో విద్యను అభ్యసించి, వేరువేరు ప్రాంతాలలో పనిచేస్తున్న స్టాఫ్ వేర్ ఉద్యోగులను వారి యొక్క మాతృ సంస్థకు పిలిపించి సహకారం కోరుతామని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ తరపున విశ్రాంత రీడర్ సూరె వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ వాకింగ్ ట్రాకును ఏర్పాటు చేయటంలో సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, యక్కలి కాశీ విశ్వనాథం, ఎస్ పరమేశ్వరరెడ్డి లను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్త గా ఎస్వికెపి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ బచ్చలకూరి డేవిడ్ స్టోన్ వ్యవహారించారు.










# యుగ పురుషుడు నందమూరి తారక రామారావు ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్

### ఏపి మారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య









**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 28)**

రాముడైనా కృష్ణుడైన భీముడైన ఏ వేషం వేసిన అన్న ఎన్టీఆర్ ఒదిగిపోయేవాడని మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. వర్చువల్ మహానాడు మండల టిడిపి అధ్యక్షుడుఅనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారని అన్నారు. 40 సంవత్సరాల క్రితమే పేదవాడికి రెండు రూపాయలకే అందజేసిన ఘనత ఎన్టీఆర్ అని తెలిపారు. టిడిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు పథకాలు అందజేస్తుందని తెలిపారు. మంత్రి స్వామి నాకు ఎటువంటి విభేదాలు లేవని కొందరు కావాలని వదంతులు సృష్టించి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కొండేపి అంటేనే దామచర్ల కుటుంబమని, దామచర్ల అంటే కొండేపి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ పరిశీలకురాలు చందన స్రవంతి, కొండపి ఏఎంసి చైర్పర్సన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, పల్లపోతు ప్రసాద్, ఎర్ర నరేంద్ర కుమార్, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, మండవ మురళీమోహన్, అనుమోలు రాజా రవీంద్ర, తానికొండ మహేంద్ర, అనుమోలు సుధాకర్ బాబు,మన్యం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, గట్టుబోయిన మల్లికార్జున, మోరుబోయిన మాల్యాద్రి, పల్లపోతు రమేష్ బాబు, దాసరి కృష్ణారావు, వెలగపూడి శ్రీనివాసరావు, వల్ల పోతే వెంకట్రావు, మన్యం మల్లికార్జున చుండి సింగయ్య, ఎంపీటీసీ గంధం స్వప్న, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రెండో రోజు హైబ్రిడ్ మహానాడు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 28)

తెలుగుదేశంపార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు రెండో రోజు వేడుకలు ఒంగోలు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో సాగుతున్నాయి . ఇందులో భాగంగా గురువారం ఒంగోలు నగరంలోని పరిధిలోని క్లస్టర్-3, కొత్తపట్నం మండలంలోని క్లస్టర్ 11, 12 డిజిటల్ సభా వేదికలకు స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ సరికొత్త డిజిటల్ పసుపు పండుగలో భాగస్వాములయ్యారు. యుగ పురుషుడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని, ఆయా క్లస్టర్ల వేదికల వద్ద అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అన్న ఎన్టీఆర్ జయంతి సంబరాల సంతోషాన్ని పంచుకుంటూ క్లస్టర్-3 వేదిక వద్ద విచ్చేసిన కూటమి శ్రేణులకు, కార్యకర్తలకు కేకు కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయంగా నిలిచిపోయారని, ఆయన ఆశయాల సాధన కోసమే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తోందని కొనియాడారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సూచనలతో టీడీపీ నాయకులు మహానాడు కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహిస్తున్నారని మాగుంట తెలిపారు. మహానాడు కార్యక్రమం చివర్లో సీఎం చంద్రబాబు ఇచ్చే సూచనలను అందరూ పాటించాలని ఎంపీ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు భద్రత కల్పించే బాధ్యత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకుంటారని ఎంపీ మాగుంట తెలిపారు. అనంతరం పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న పలువురు సీనియర్, ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే, పరిశీలకులు శివప్రసాద్ ప్రత్యేకంగా శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి త్యాగాల వల్లే కూటమి చారిత్రాత్మక విజయం సాధించిందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని ఆధునికీకరించే దిశగా ముందడుగు

### ఖాళీ స్థలాన్ని పరిశీలించిన ఒంగోలు ఎంపి మాగుంట, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు
### పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రణాళికలు
### పోలీసులు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌లో ఆటలాడుతున్న చిన్నారులను చూసి ఆనందం వ్యక్తం చేసిన ఎంపి మాగుంట
### ఎంపీని చూసిన వెంటనే "హాయ్ అంకుల్" అంటూ కేరింతలు కొట్టిన చిన్నారులు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 28)

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పిల్లలు సమ్మర్ క్యాంపును తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ పరిసర ప్రాంత అభివృద్ధికి చేపట్టనున్న ప్రణాళికల గురించి జిల్లా ఎస్పీ ఎంపీకి వివరించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆ స్థలాన్ని పోలీస్ సిబ్బంది సంక్షేమం కొరకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఆ ప్రదేశంలో టెన్నిస్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, షటిల్ కోర్ట్, క్రికెట్ ఆడుకునే మైదానం, విశాలమైన గ్రౌండ్‌తో పాటు అందమైన ఉద్యానవనం ఏర్పాటు చేయుటకు అనుకూలంగా ఉన్నాయన్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఈ అభివృద్ధి కార్యక్రమాలు పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రాంగణంలో నిర్వహిస్తున్న పిల్లల సమ్మర్ క్యాంప్‌ను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి సందర్శించారు. చిన్నారులకు హాయ్ చెబుతూ ఉత్సాహపరిచారు. పిల్లలు వివిధ క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొంటున్న తీరును అభినందించారు. విద్యతో పాటు క్రీడలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు కూడా పిల్లల భవిష్యత్తుకు ఎంతో అవసరమన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆధునిక వసతులు కల్పించేందుకు అవసరమైన తన వంతు సహకారం అందిస్తామని, పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని మరింత సుందరంగా, ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న కార్యక్రమాలకు పూర్తి సహకారం అందజేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణతో పాటు శారీరక వ్యాయామం, క్రీడలు, ప్రశాంత వాతావరణం ఎంతో అవసరమని, అందుకు అనుగుణంగా ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామరెడ్డి, ఎఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.




# తారక రాముడికి ఘన నివాళి దిగ్విజయంగా ముగిసిన మహానాడు

### ఎమ్మెల్యే ఇంటూరి సారధ్యంలో సూపర్ సక్సెస్
### 12 క్లస్టర్లలో పసుపు సైనికుల ప్రభంజనం
### కార్యకర్తల హాజరు నమోదులో కందుకూరు రికార్డ్ రాష్ట్రస్థాయిలో...
### నెంబర్ 1 స్థానంలో క్లస్టర్ 6
### నియోజకవర్గాల స్థాయిలో కందుకూరుకు 4వ స్థానం
### ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేసిన చంద్రన్న
### రెండో రోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 28)

రెండు రోజుల మహానాడు దిగ్విజయంగా ముగిసింది. పసుపు పండుగ నిర్వహణలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారధ్యంలో కందుకూరు నియోజకవర్గం రికార్డ్ సృష్టించింది. ప్రతిఫలంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీనుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. మహానాడును అద్భుతంగా నిర్వహించావంటూ నాగేశ్వరరావును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందనలు తెలియజేయడం విశేషం. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొత్తం 12 క్లస్టర్ల పరిధిలో కందుకూరు పట్టణంలో 4, ఉలవపాడులో 3, గుడ్లూరులో 2, లింగసముద్రంలో ఒకచోట హైబ్రిడ్ విధానంలో మహానాడు వేడుకను రెండవ రోజు నిర్వహించారు. తొలిరోజు కంటే రెట్టింపు ఉత్సాహంతో, పార్టీ నేతలు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు కార్యక్రమాల్లో పాల్గొనగా, పసుపు సైన్యం సందడితో కళ్యాణ మండపాలు కిక్కిరిసిపోయాయి. ప్రతి గ్రామం నుంచి వందలాదిమంది స్వచ్ఛందంగా తరలివచ్చి పార్టీపై అభిమానాన్ని చాటుకున్నారు. అన్నగారికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్ని క్లస్టర్ల వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొని, పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ముందుగా పట్టణంలోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ప్రత్యేక వేదికల వద్ద అన్నగారికి నివాళులు అర్పించడంతోపాటు కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్చువల్ విధానంలో నిర్వహించుకున్న మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. స్వర్గీయ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నేత నారా లోకేష్ గురించి పదేపదే ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి వారు చేసిన కృషిని వివరించారు. అలాగే కోట్ల మంది సుశిక్షితులైన సైన్యాన్ని తయారు చేయడమే కాకుండా, వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్న లోకేష్ నాయకత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రోజురోజుకు బలంగా తయారవుతోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. 20 ఏళ్ల తర్వాత కందుకూరు చరిత్రను తిరగరాస్తూ సృష్టించిన ప్రభంజనంలో ప్రతి కార్యకర్త చెమట చుక్క ఉందని ఆయన గుర్తు చేశారు. వారందరి కష్టాన్ని, త్యాగాన్ని తాను జీవితాంతం మరిచిపోనని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, కార్యకర్త సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. నాయకుల మధ్య ఉన్న చిన్న చిన్న విభేదాలు పక్కనపెట్టి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉలవపాడులో జరిగిన మహానాడులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పసుపు పండుగ మహానాడును చూస్తుంటే కడుపు నిండిపోతోందని, ఇంతమంది కార్యకర్తల ఆశీస్సులు ఉన్న తెలుగుదేశం పార్టీకి ఇక తిరిగే లేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి పట్టుదల, ముందుచూపుతో రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతోందని అన్నారు. మహానాడు నిర్వహణలో కందుకూరు రికార్డు మహానాడుకు సంబంధించి కార్యకర్తల హాజరు నమోదులో కందుకూరు నియోజకవర్గం రికార్డ్ సృష్టించింది. మొత్తం 175 నియోజకవర్గాల్లో, నాలుగవ స్థానంలో నిలిచింది. అలాగే కందుకూరు పట్టణంలోని 6 వ క్లస్టర్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పార్టీ పెద్దలు ప్రకటించారు. మహానాడు తొలి రోజున ఈ క్లస్టర్ నుంచి 2555 మంది, రెండవ రోజున 3763 మంది కార్యకర్తలు తమ హాజరు నమోదు చేసుకున్నారు. మొత్తంగా 6318 మంది తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవడంతో రాష్ట్రస్థాయిలో రికార్డు సృష్టించినట్లు అయ్యింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును పార్టీ అధిష్టానం ప్రత్యేకంగా ప్రశంసించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎమ్మెల్యే ను అభినందిస్తూ, మహానాడును అత్యద్భుతంగా నిర్వహించారని పొగడ్తలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నియోజకవర్గ నేతలు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 6వ క్లస్టర్ ఇంచార్జి చిలకపాటి మధును ఎమ్మెల్యే నాగేశ్వరరావు, పలువురు నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకురాలు మట్టం శ్రావణిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, మాదాల లక్ష్మీనరసింహం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, వంకాయలపాటి మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, చిలకపాటి మధు, గొంది నరసింగరావు, బొద్దులూరి కొండలరావు, చిత్తారు మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, పోలుబోయిన శ్రీనివాసులు, బెల్లం కృష్ణమోహన్, వాసు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, గ్రామ, వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.